# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

శుక్రవారం
హైదరాబాద్
14.03.2025

సంపుటి : 15 సంచిక: 185
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV




## రాష్ట్ర ప్రజలకు సీఎం రేవంత్ హోలీ విషెస్

రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని అన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాలు జరుపుకునే ఈ పండుగ సమైక్యతకు అద్దం పడుతుందని అభిప్రాయపడ్డారు. అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఈ హోలీ పండుగ అందరి కుటుంబాల్లో ఆనందోత్సాహాలు నింపాలని ఆకాంక్షించారు.

# నేను ఎవరి ట్రాప్‌లో పడ

- రాహుల్ గాంధీతో ఫోటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదు
- గాంధీ కుటుంబంతో నాకు మంచి రిలేషన్ ఉన్నది
- నేను ఎవరో తెలియకుండానే పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రిని చేశారా?
- కేసీఆర్ రావాల్సింది గవర్నర్ స్పీచ్‌కు కాదు.. చర్చకూ
- చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థమేంటి?
- పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్‌లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ పైశాచికలా?
- మిగతా రాష్ట్రాల కేంద్ర మంత్రులు కావాల్సినవన్నీ సాధించుకుంటే కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోరు?
- ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవాలి
- హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాలకు సహకరించాలని కేంద్రమంత్రి జైశంకర్‌ను కోరిన ముఖ్యమంత్రి



**చట్టం ఢిల్లీ:** మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సింది తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి కాదని, చర్చకు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్‌లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా?..**

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానెవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విబేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు. మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

**భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలి..**

తెలంగాణ రైజింగ్‌కు మద్దతుగా నిలవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కేంద్ర మంత్రి జైశంకర్ ను కోరారు. ఈ మేనరకు వినతి పత్రం అందజేశారు సీఎం రేవంత్. హైదరాబాద్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న అంతర్జాతీయ కార్యక్రమాలైన మిస్ వరల్డ్, గ్లోబల్ డీప్ టెక్ సదస్సు, భారత్ సమ్మిట్, యానిమేషన్ గేమింగ్, వీఎఫ్ఎక్స్‌తో పాటు వినోద పరిశ్రమలో తెలంగాణ బలాన్ని చాటే ఇండియా జాయ్ కార్యక్రమాలకు సహకరించాలని విన్నవించారు. ఈ కార్యక్రమాల నిర్వహణ ద్వారా తెలంగాణ రైజింగ్‌ను ప్రోత్సహించేందుకు మద్దతు ఇవ్వాలని కేంద్ర మంత్రి జైశంకర్‌ను సీఎం రేవంత్ కోరారు. తెలంగాణ రైజింగ్‌ను విదేశాల్లో భారత్ కార్యక్రమాల్లోనూ ప్రచారం చేయాలని, దౌత్య, లాజిస్టిక్ సహాయంతో హైదరాబాద్‌లో నిర్వహించే కార్యక్రమాల విజయవంతానికి సహకరించాలని కేంద్ర మంత్రి జైశంకర్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు.

# ఊపర్ షేర్వానీ





- అందర్ పరేషాని అంటే ఎట్లా ?
- 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇవ్వాలి
- సమగ్ర కుల సర్వే బీసీలను మెప్పించుకోలేపోయింది: ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- ప్రభుత్వ డేటా దాచడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ సమాధానం

**చట్టం హైదరాబాద్:** ప్రభుత్వం దగ్గర డేటా ఉందని, ప్రభుత్వ డేటా దాచడం లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శాసన మండలిలో కుల గణన, బీసీ రిజర్వేషన్ల పై జరిగిన చర్చలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకి సమాధానమిచ్చారు. కుల సర్వేపై సభ్యులు సమాచారం ఇచ్చా రని, సర్వేలో పాల్గొన్నారు, ప్రత్యక్ష ఫీల్డ్ విజిట్ చేశామన్నారు. రాష్ట్రంలో ప్రతి 150 ఇళ్లను ఒక యూనిట్‌గా తీసుకొని ఆ 150 ఇళ్లకు ఒక ఎన్యుమరెటర్ ని 10 మంది ఎన్యుమరెటర్లకు ఒక పరిశిలకుడిని పెట్టీ వికేంద్రీకరణ ద్వారా శిక్షణ ఇచ్చి ప్రశ్నావళి ఇచ్చి సమాచారాన్ని సేకరిం చామని వెల్లడించారు. స్వచ్ఛందంగా తెలంగాణ సమాజం సమాచారం ఇచిందని పేర్కొన్నారు. బలహీన వర్గాలకు 56 శాతంగా ఈ ప్రభుత్వం దగ్గర లెక్కలు ఉన్నాయని వెల్లడించారు. బిసి మేధావులను, ప్రొఫెసర్ పని సంఘాల నాయకులను, మా ఛాంబర్‌లో సమావేశాన్ని ఏర్పాటు చేశా, వారు మూడు అంశాలు కోరారన్నారు. మిస్ అయిన వారు ఉంటే అప్లికేషన్ పెట్టుకోవటానికి అవకాశం ఇవ్వాలని కోరారని వెల్లడించారు. గత నెల 12 నుండి 28 వ తేది మధ్య ఆన్‌లైన్‌లో ప్రత్యేక ప్రజా పాలన కార్యాలయాలలో ఫోన్ ద్వారా సమాచారం ఇస్తే ఇంటి వద్దకు వచ్చి సమాచారాన్ని సేకరించారని, సమాచారాన్ని సేకరించి 18 వ తారీఖు చట్టం చేస్తున్నామని వెల్లడించారు.

**ఏమైనా పొరపాటు ఉంటే..**

చట్టం చేసి కేంద్రం వద్దకు పోయి స్థానిక సంస్థలతో పాటు విద్యా ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు పెంచుతూ చట్టం చేస్తున్నామని తెలిపారు. దీనిని అమలు చేసుకునే దిశగా బలహీన వర్గాల బిడ్డగా శాతానికి సంబంధించి ఈ మేజర్ అంశానికి విఘాతం చేయవద్దని కోరారు. రాహుల్ గాంధీ దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని చెప్తున్నారన్నారు. జాతీయ స్థాయిలో అధికారంలో అన్న పార్టీ కుల గణన చేయడం లేదన్నారు.56 శాతం బిసి జనాభాకి 42 శాతం రిజర్వేషన్ లు చేస్తున్నామని, దీనిపై రాజ్యాంగ సవరణ జరగాలన్నారు. ఇడబ్ల్యూఎస్ కోసం 10 శాతం రిజర్వేషన్ల కోసం రాజ్యాంగ సవరణ చేశారు. దానిని రోల్ మోడల్ తీసుకొని ఎందుకు చేయరు అని అడిగడానికి ప్రయత్నం చేస్తున్నామని వెల్లడించారు. 'సర్వేలో పాల్గొన్నాం. అందరం సమాచారం ఇచ్చాం. ప్రత్యక్షంగా నేను పర్యవేక్షించాను. సమాచారం ఏమైనా పొరపాటు ఉంటే అడగండి. ఆరోపణలు చేస్తే పొరపాటు. 150 ఇళ్లకు ఒక స్టిక్కర్ వేసి ఒక ఎన్యుమారెటర్ ను వేసి సమాచారాన్ని సేకరించామన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం



- కాంగ్రెస్ నుంచి ముగ్గురు, బీఆర్ఎస్, సీపీఐ నుంచి ఒక్కొక్కరు నామినేషన్
- ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఐదుగురు మాత్రమే నామినేషన్లు దాఖలు
- ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ప్రకటన
- అధికారిక పత్రాలు అందజేసిన ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్

**చట్టం హైదరాబాద్:** తెలంగాణలోని ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఖాళీ అయిన ఈ 5 స్థానాల్లో మూడు స్థానాల్లో కాంగ్రెస్, ఒకస్థానంలో సీపీఐ, ఒకస్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లు నామినేషన్లు దాఖలు చేశారు. ఇక సీపీఐ నుంచి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ నామినేషన్లు దాఖలు చేశారు. అయితే నామినేషన్ల ఉపసంహరణ గడువు మార్చి 13 సాయంత్రం 5 గంటలతో ముగిసింది. దీంతో ఎమ్మెల్సీలు ఏకగ్రీవం అయినట్లు అధికారిక ప్రకటన వెలువడింది.ఏకగ్రీవం అయిన ఎమ్మెల్సీలు విజయశాంతి(కాంగ్రెస్), అద్దంకి దయాకర్(కాంగ్రెస్), శంకర్ నాయక్(కాంగ్రెస్), సత్యం (సీపీఐ), దాసోజు శ్రవణ్(బీఆర్ఎస్) నుంచి ఎన్నికైయ్యారు.

**నామినేషన్ల ఉపసంహరణ గడువు..**

తెలంగాణలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నిక ఏకగ్రీవం అయ్యింది. బుధవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. దీంతో ఐదు స్థానాలకు ఐదుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరితో పాటు మరో ఆరుగురు నామినేషన్లు దాఖలు చేయగా.. నామినేషన్లు సరిగా దాఖలు చేయని కారణంగా అవి తిరస్కరించబడ్డాయి. దీంతో ఈ ఐదుగురు ఏకగ్రీవం అయ్యారు. ఈ ఐదు స్థానాలు ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు.తెలంగాణ అసెంబ్లీలో ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా కాంగ్రెస్‌కు 4 స్థానాలు రాగా వాటిలో ఒకటి పొత్తులో భాగంగా సీపీఐకి కేటాయించింది. ఫలితంగా కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్‌లు.. సీపీఐ నుంచి సత్యం నామినేషన్ వేసిన సంగతి తెలిసిందే. ఇక బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రావణ నామినేషన్ దాఖలు చేశారు. అయితే వీరంతా ఏకగ్రీవం అయినట్లు ఈసీ ప్రకటించింది.



# ఎమ్మెల్సీ ఇస్తే ఎందుకు అక్కసు

- బీఆర్ఎస్ బండారం బయట పెడతానని భయం అవుతోందా?
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి

**చట్టం హైదరాబాద్:** తెలంగాణ వ్యతిరేక శక్తులను మళ్లీ బీజేపీ దింపబోతుందంటూ కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికలకు ఆపరేషన్ స్టార్ట్ చేసింది. అందుకే తెలంగాణ ఉద్యమకారులపై కుట్ర చేస్తుందంటూ ఆమె ఆరోపణలు గుప్పించారు. ''నాకు ఎమ్మెల్సీ ఇస్తే ఎందుకు అక్కసు. నేను తెలంగాణ కోసం ఆస్తులు అమ్మాను'' అంటూ ఆమె వ్యాఖ్యానించారు. కేసీఆర్ నా పార్టీని విలీనం చేయాలని రిక్వెస్ట్ చేస్తే.. విలీనం చేసా.. నన్ను విమర్శించిన వారిని ఎవరినీ వదిలిపెట్టాను. కేసీఆర్‌ను వదిలిపెట్టేది లేదు.. అవినీతి విషయం లో అన్ని లెక్కలు తేలుస్తాం'' అంటూ విజయశాంతి హెచ్చరించారు. ''నేను కొత్త మనిషిలాగా ప్రశ్నలు వేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లకు నేను సేవలు అందించాను. బీజేపీ, బీఆర్ఎస్ సరైన నిర్ణయాలు తీసుకోలేదు కాబట్టే ఆ పార్టీని వదిలేశాను' అని విజయశాంతి చెప్పారు. 'ఎమ్మెల్సీగా మీ బండారం బయట పెడతానని భయం అవుతోందా?. నా పార్టీని విలీనం చేయించుకొని నన్ను మోసం చేశారు. విజయశాంతికి తెలంగాణకి సంబంధం లేదా?. ఒక్క ఓటు రెండు రాష్ట్రాలు అన్నారు కాబట్టి నేను బీజేపీకి వెళ్లాను. నేను తెలంగాణ ఉద్యమం మొదలు పెట్టినప్పుడు కేసీఆర్ టీడీపీలో ఉన్నారు. తెలంగాణ కేసీఆర్ సొత్తు కాదన్నారు.

**ప్రతిరోజూ నన్ను అవమానించారు..**

తెలంగాణ రాష్ట్ర సాధనకు నా వంతు కృషి నేను చేశాను. తెలంగాణ ఇస్తున్న సమయంలో కేసీఆర్ పార్లమెంటులో లేరు'' అని విజయశాంతి అన్నారు. 'కేసీఆర్ తన దొరబుద్ధి నిరూపించుకుంటున్నారు. దొరలు ఓటేస్తేనే కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారా?. నింద వేయడం కాదు. నేను గట్స్ ఉన్న మహిళని. ప్రతిరోజూ నన్ను అవమానించారు. నన్ను హింసపెట్టి పార్టీని విలీనం చేయించుకున్నారు. ఇద్దరి ఆశయం తెలంగాణ రాష్ట్రం అయినప్పుడు రెండు పార్టీలు ఎందుకని అనుకున్నాం. తెలంగాణ వ్యతిరేకి కిరణ్ కుమార్‌రెడ్డి బీజేపీలోకి వచ్చినందుకు ఆ పార్టీని వదిలేశాను. మాజీ సీఎం కిరణ్ కుమార్‌రెడ్డి, కిషన్ రెడ్డి స్నేహితులు '' అని విజయశాంతి పేర్కొన్నారు. కాపలా కుక్కలాగా తెలంగాణని కాపాడుకున్నాం. 7 లక్షల కోట్ల అప్పు ఎలా అయిందో విడిచిపెట్టకుండా అడగాలి. కేసీఆర్ మోసాలన్నీ బయటకి తీయాలి. కేసీఆర్ ఇప్పటికైనా వాస్తవాలు మాట్లాడు. మేం కష్టపడి తెచ్చుకున్న రాష్ట్రం ఇది'' అంటూ విజయశాంతి వ్యాఖ్యానించారు.

# జగదీష్ రెడ్డిపై సస్పెన్షన్




**చట్టం హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడీగా సాగుతున్నాయి. సభ ప్రారంభమైన రెండో రోజే... అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం సాగింది. గవర్నర్ ప్రసంగంపై బీఆర్ఎస్ తరపున జగదీశ్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ తీరును తప్పుబట్టారు. ఈ క్రమంలోనే అధికారపక్షం వైపు నుంచి పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు అడ్డు చెప్పే ప్రయత్నం చేశారు. జగదీశ్ రెడ్డి మాట్లాడే సమయంలో స్పీకర్ కల్పించుకొని సభా సంప్రదాయలకు అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. అయితే ఇందుకు స్పందించిన జగదీశ్ రెడ్డి స్పీకర్‌ను ఉద్దేశిస్తూ కొన్ని వ్యాఖ్యలు చేశారు. తాను ఎలాంటి సభా సంప్రదాయాలను ఉల్లఘించానో చెప్పాలని కోరారు. అంతేకాదు ఈ సభలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. మా అందరీ తరపున పెద్ద మనిషిగా మీరు స్పీకర్‌గా కూర్చీలో ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈ సభ మీ సొంతం కూడా కాదు అంటూ మాట్లాడారు.

**జగదీశ్ రెడ్డి వ్యాఖ్యలపై దుమారం..**

జగదీశ్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో సభలో గందరగోళం నెలకొంది. సభా సంప్రదాయాలకు విరుద్ధంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడారని స్పీకర్ ప్రసాద్ కుమార్ కూడా ఆక్షేపించారు. మరోవైపు శాసనభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు తీవ్రస్థాయిలో స్పందించారు. స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు ఆయన క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయన అహంకారంతో మాట్లాడకుండా క్షమాపణ చెప్పాల్సిందేనంటూ పట్టుబట్టారు. మరోవైపు బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడుతూ... జగదీశ్ రెడ్డి మాట్లాడిన దాంట్లో ఏం తప్పు ఉందని ప్రశ్నించారు. క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. సభలో ప్రతి సభ్యుడికి హక్కులు ఉంటాయని స్పష్టం చేశారు. సభలో గందరదోళం నెలకొనటంతో స్పీకర్ వాయిదా వేశారు.

స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరం: మంత్రులు

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడింది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్ ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. మరోవైపు ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# అంతరాలను అధిగమించే ఆనందాల హోలీ

- **అంతర్జాతీయ చిత్రకారులు రుస్తుం**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** హోళీ పండుగను పురస్కరించుకుని గురువారం రుస్తుం ఆర్ట్ గ్యాలరీ సిద్దిపేటలో "అంతరంగుల ఆనందాల హోళీ" చిత్రాలను ప్రఖ్యాత చిత్రకారులు రుస్తుం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "హోళీ హోళీలరంగా హోళీ చెమ్మకేళిల హోళీ" "రింగు రింగు పిల్లా రూపులదండా, దండగాదురా దామం "మొగ్గా" గోగులుపుచే గోగులుగాచే ఓలచ్చగుమ్మడి గోగిపువ్వుతెచ్చి రంగుచేసిపూస్తా ఓలచ్చగుమ్మడి" జనపదాలు చిన్నప్పుడు సంతోషాన్ని సంస్కృతి పునరుత్తేజం కల్గించేవి. తెలంగాణ పండుగలకు సీఎం పెద్దపీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర ఖ్యాతిని సంక్షేమ పథకాలతో దూసుకుపోతున్నారు. హెళీ జనచైతన్యాన్ని ఆట పాటలద్వారా సంస్కృతిని జాగృత పరుస్తాయని సహజీవనాన్ని పెంపొందించి శోభాయమానంగా తీర్చిదిద్దుతాయన్నారు. అంతరాలను అధిగమించే అంతరంగుల భాహ్యపండుగ రంగుల హోళీ, సహజీవన సౌందర్యానికి ప్రతీక అని, ప్రేమానురాగాలు సమత మమత ఆప్యాయతలు పెంపొందించి సుఖసంతోషాలతో ప్రపంచ నలుమూలల్లో ఐక్యతను చాటుతాయని మానవతా చిత్రకారులు రుస్తుం ఆకాంక్షిస్తూ అందరికి హోళీ కలర్ఫుల్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆటపాటల బతుకమ్మ బోనాలు కోలాటం, అసైదూల ఆత్మీయతలే తెలంగాణ శ్రమజీవన పండుగలు. ప్రభుత్వం ఆరోగ్య దృష్ట్యా గుంపులు గుంపులుగా కెమికల్ రంగులు వాడకుండ వాడవాడలా, ప్రకృతి రంగులతో ప్రతి ఒక్కరు ఇంట్లో హోళీ అనందాలను పంచుకోవలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఏ. ఎఫ్ అధ్యక్షురాలు జులేఖరుస్తుం, నైరూప్య చిత్రకారుడు నహీం రుస్తుం, అసిస్టెంట్ ప్రొఫెసర్, రూబీనారుస్తుం, మహ్మద్ సాధిక్, ఎండి రహీం తదితరులు పాల్గొన్నారు.

# బాలింతలకు పండ్లు పంపిణీ



**చట్టం, నవీపేట్ :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత జన్మదినోత్సవాన్ని పురారస్కరించుని నవీపేట్ మండలం బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హనుమాండ్లు ఆధ్వర్యంలో జిల్లా జనరల్ ఆసుపత్రిలో బాలింతలకు, రోగులకు గురువారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ప్రతి సంవత్సరం పుట్టినరోజు జరుపుకోవాలని అలాగే రానున్న రోజుల్లో మంచి మంచి పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆ భగవంతుని ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. నవీపేట్ మండల ప్రజల తరపున ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవిత అభిమానులు కమ్మరి కృష్ణ, రాజశేఖర్, వినోద్, రాజేష్, ఆజం, మైపాల్, లక్ష్మణ్, బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేసి, మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు నరసింగరావు మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో మంచి పదవులు పొంది ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని అన్నారు. ఎమ్మెల్సీ కవితకు నవీపేట్ పట్టణ మరియు మండల ప్రజలు తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవీపేట్ సొసైటీ చైర్మన్ నేల కంటి అబ్బన్న, వైస్ చైర్మన్ దొంత ప్రవీణ్, జిల్లా నాయకులు తెడ్డు పోశెట్టి, సీనియర్ నాయకులు లోకం నరసయ్య, అల్లం రమేష్, గైని సతీష్, శ్యామ్, ఈర్నాల స్వామి, అర్షద్, యూత్ అధ్యక్షులు డాన్ సాయి, మాజీ సర్పంచులు రవీందర్ రెడ్డి, అబ్దుల్ రావుప్, సుదర్శన్, మాజీ ఎంపీటీసీలు జనార్ధన్, గైని మోహన్, మరియు నాయకులు బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బుర్ర సురేష్, మాంతం గంగన్న, సాయిబాబా, గౌతమ్, అంబర్ సింగ్, అజ్జు, శ్రీనివాస్, కళ్యాణ్, నాగరావు, అఫ్జల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు హోలీ పండుగ వేడుకలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ పట్టణ కేంద్రంలోని స్థానిక వశిష్ట ఇంపల్స్ ఈ టెక్నో స్కూల్ ఆదర్శ్ నగర్ యందు ముందస్తు హోళీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు రంగులు చల్లుకుంటూ వారిమధ్య గల స్నేహ మరియు సోదర భావాల్ని వ్యక్తపరుచుకుంటూ తమ ఆనందాన్ని పంచుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీ గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గారు మాట్లాడుతూ ఇది ఒక సామాజికమైన పండుగ అని ప్రతి పండగల్లా పూజలతో కాకుండా రంగులు చల్లుతూ పండుగ జరుపుతారని, ఈ పండగ పురాణ కథలతో ముడిపడి ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గొల్లపల్లి మాధవి పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ దేవిదాస్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉషోదయ పాఠశాలలో ముందస్తు హోలీ పండుగ వేడుకలు



**చట్టం, బోథ్ :** సోనాలా మండల కేంద్రంలో గల ఉషోదయ పాఠశాలలో ముందస్తు హోలీ పండగను ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు రంగులు చల్లు కుంటూ వారి మధ్య గల స్నేహ సోదర భావాలని వ్యక్త పరుస్తూ తమ ఆనందని పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎ. గంగాధర్ మాట్లాడుతూ ఇది ఒక సామాజికమైన పండగ అని ప్రతి పండగ పూజలతో జరుపుకుంటే ఈ పండగ రంగులు చల్లుతు జరుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యయులు వెంకటస్వామి, సంజయ్, భూషణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి తప్పకుండా సహకరిస్తాం

- **కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా**



**చట్టం న్యూస్, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం పెద్ద గొట్టి ముక్కల గ్రామంలో నిర్మించ తలపెట్టిన పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణానికి గాను తన వంతు సహాయాన్ని తప్పకుండా అందిస్తారని శివ్వంపేట మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా, గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మిస్తున్న నిర్వాహకులు స్రవంతి నవీన్ గుప్తా, స్వగృహానికి గురువారం నాడు వచ్చి విరాళం అందజేయాలని విజ్ఞప్తి చేశారు .వారు అడిగిన వెంటనే స్రవంతి నవీన్ గుప్తా, కాదనకుండా భక్తి భావమే తమకు అదృష్టమని అప్పటికప్పుడే 51 వేల రూపాయలు త్వరలో అందజేస్తా నని, పెద్దమ్మతల్లి దేవాలయం నిర్వాహకులకు మాట ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్దగొట్టిముక్కల గ్రామ నాయకులు, గ్రామస్తులు, స్రవంతి నవీన్ గుప్తా,ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్రవంతి నవీన్ గుప్తా మాట్లాడుతూ తనకు తోచిన విధంగా ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్నానని గుర్తు చేశారు. దేవాలయాల నిర్మాణాలకు తన వంతుగా తోచిన విధంగా విరాళాలు అందజేస్తున్నానని అన్నారు. తన వద్దకు ఎవరు వచ్చినా సహాయ సహకారాలు అందిస్తున్నానన్నారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామా లలో ఆపదలో ఉన్నట్లు తెలిస్తే సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముదిరాజ్ సంఘం తరపున పెద్ద గొట్టిముక్కుల గ్రామస్తులు స్రవంతి నవీన్ గుప్తా,ను ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి : పి డి ఎస్ యు




**చట్టం, బీబీపేట్ :** యు. జి. సి. నూతన ముసాయిదా 2025ను వెంటనే రద్దు చేయాలని, విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని కాపాడుకుందామని, విద్యారంగా సమస్యల పరిష్కారం విద్యార్థుల హక్కుల సాధనకే ఉద్యమించాలని డిమాండ్ చేస్తూ పి డి ఎస్ యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఈనెల 18న కాకతీయ యూనివర్సిటీలో జరిగే యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రాష్ట్ర సదస్సు కరపత్రాలను తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ముందు ఆవిష్కరించడం జరిగింది.

ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ దేశంలోని విశ్వవిద్యాలయాలు విద్యార్థుల విజ్ఞాన అభివృద్ధికి, నాణ్యమైన పరిశోధనలకు, విభిన్న ఆలోచనలకు, సంఘర్షణలకు ప్రధాన కేంద్రాలుగా ఉండాలని తెలిపారు. సమాజ పూరోగభివృద్ధిలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలన్నారు. ఒక దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుంటుందని ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ కొఠారి సూచించారన్నారు. విశ్వవిద్యాలయంలో చదువుతున్న విద్యార్థుల ఆలోచనలు, నేర్చుకున్న విజ్ఞానం, కేవలం సెల్ఫోన్ వాట్సప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇంస్టాగ్రామ్ లకి పరిమితం కాకుండా దేశ భవిష్యత్తుకు, సమాజ సమిష్టి ప్రయోజనాలు నెరవేర్చే విధంగా ఉండాలన్నారు. గత ఐదు దశాబ్దాలుగా పిడిఎస్యు విద్యారంగ సమస్యల పరిష్కారం, విద్యార్థుల హక్కుల, శాస్త్రీయ విద్యా, కుల,మత, ఆర్థిక అసమానతలు లేని సమానత్వ సమాజ స్థాపన ధ్యేయంగా అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదన్నారు. దేశంలో నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్య వ్యవస్థ పై మేధావుల, విద్యావేత్తల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా నూతన జాతీయ విద్యా విధానం 2020, యూజీసీ నూతన ముసాయిదా 2025 తీసుకువచ్చి విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. తద్వారా దేశ సమైక్య స్ఫూర్తిని, రాష్ట్రాల హక్కులను విశ్వవిద్యాలయాల మనుగడ, స్వయం ప్రతిపత్తిని ప్రశ్నార్థకంగా మార్చే చర్యలు తప్ప మరొకటి కాదన్నారు. దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాన్ని పెట్టుబడిదారులకు కట్టబెట్టే కుట్రపూరిత చర్యలు యుజిసి ముసాయిదాలో దాగి ఉన్నాయన్నారు. నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం భారత పౌరుల మెదళ్లను, విషతుల్యం చేస్తూ కులం, మతం అందత్వంతో కూడిన మూఢత్వ విష బీజాలు నాటుతూ దేశంలో కులమత కుంపట్లు రాజెస్తుందన్నారు. బిజెపి ఆర్ఎస్ఎస్, సంఘ్ పరివార్ కనుసన్నల్లో విద్యావ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ, కాషాయీకరణ చేస్తూ ఎస్సీ, ఎస్టీ, బీసీ అనగారిన వర్గాల్లో, ఉన్నత వర్గాల్లో ఉన్న బీద వాళ్లకు కూడా ఉద్యోగ రిజర్వేషన్ అవకాశాలు గండి కొట్టే విధంగా బిజెపి చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కుల, మతాలకతీతంగా సంఘటితమై విద్యా వ్యవస్థను, విశ్వవిద్యాలయం ప్రతిపత్తిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. దేశంలో, రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యంలో అభివృద్ధికి నోచుకోక, సరిపడా నిధులు లేక, నాణ్యమైన పరిశోధనలు లేక, కొట్టుమిట్టాడుతున్నాయన్నారు. యూనివర్సిటీలో అడ్మిషన్ పొందిన పేద విద్యార్థులందరికీ హాస్టల్ వసతి ఇవ్వకుండా రెగ్యులర్ కోర్సులు ఉంచకుండా సెల్ ఫైనాన్స్ కోర్సుల పేరిట ప్రైవేటు విద్యా సంస్థలను తలదన్నే రీతిలో పేద విద్యార్థులపై అనేక రకాల ఫీజుల బారని మోపుతున్నాయన్నారు. 78 ఏళ్ల సంవత్సరాల స్వాతంత్ర పాలన దేశంలో పేదలకు కనీసం ఉచితంగా నాణ్యమైన విద్య,వైద్యాన్ని అందించలేకపోవడం బాధాకరమన్నారు. ప్రభుత్వాలు విద్యారంగాన్ని వ్యాపారమయంగా మార్చడంతో డబ్బు సంచులతో నేడు విద్యను కొనుక్కునే దుస్థితి ఏర్పడిందన్నారు. కాబట్టి ప్రభుత్వాలు విద్యారంగంలో తీసుకువస్తున్నారు. విద్యార్థి వ్యతిరేక సంస్కరణపై విద్యా ప్రైవేటు కార్పోరేటర్ వ్యతిరేకంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ విద్యార్థుల్లోకం పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇదే క్రమంలో సామాజిక లౌకిక ప్రజాతంత్ర విప్లవ ఉద్యమాలకు పొలిటిగడ్డ అయినా కాకతీయ యూనివర్సిటీలో మార్చ్ 18 పిడిఎస్యు తెలంగాణ యూనివర్సిటీ విద్యార్థుల రాష్ట్ర స్థాయి సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుకు విద్యార్థులు, మేధావులు హాజరై విజయవంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు విద్యార్థి నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాం గుండెల్లో రణభేరి మ్రోగించిన అనభేరి ప్రభాకర్ రావు

- **"నిజాంను మరియు రజాకార్లను ఎదిరించిన ఎల్లాపు ముద్దుబిడ్డ అనభేరి."**
- **మార్చ్ 14,అనభేరి 77 వ వర్ధంతి సందర్భంగా....**



అనభేరి ప్రభాకరరావు తెలంగాణ రాష్ట్ర గెరిల్లా నాయకుడుగా, భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రభావవంతమైన విప్లవకారులలో ఒకడిగా నిజాం, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి 1948 మార్చి 14న జరిగిన దాడిలో మరణించిన ఒక నేతగా గుర్తించబడ్డాడు.

నిజాంకు వ్యతిరేకంగా విప్లవ కార్యకలాపాలలో పాల్గొన్న హిందూ ఎల్లాపు కుటుంబంలో జన్మించిన అనభేరి యుక్తవయసులోనే విప్లవ ఉద్యమాలలో పాల్గొంటూ, కమ్యూనిజం వైపు ఆకర్షితుడై నిజాంకు వ్యతిరేకంగా ఏర్పడిన అనేక విప్లవ సంస్థలలో భాగస్వామ్యుడయ్యాడు. నిజాం హయాంలో తెలుగు మాట్లాడే ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని, పేద వాడికి న్యాయం జరగాలని కళాశాలలో చదువుతున్నప్పుడే ఆదర్శమూర్తుల నుంచి స్ఫూర్తి పొంది విద్యార్థి దశలోనే నిజాం వ్యతిరేక ఉద్యమంలోకి ప్రవేశించాడు. అనభేరి ప్రభాకర్ రావు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపల్లి గ్రామంలో యెల్లాపు దంపతులైన అనభేరి వెంకటేశ్వరరావు రాధాబాయిలకు 1910 ఆగస్టు 15న రెండవ సంతానంగా జన్మించారు.400 వందల ఎకరాలకు పైగా భూములున్న భూస్వామ్య కుటుంబంలో జన్మించిన ఆనాటి పరిస్థితులకు అనుగుణంగా చిన్న వయస్సు లోనే సరళా దేవితో అనభేరి ప్రభాకర్ రావుకు వివాహం జరుగగా వారికి ముగ్గురు కుమార్తెలు జన్మించారు. తన స్వగ్రామంలో పటేల్, పట్వారీ, భూస్వామ్య విధానాలకు స్వస్తి పలకాలని, వెట్టి చాకిరి, బానిసత్వం ఉండకూడదని భావించి పాలేరుల పిల్లలను బడిలో చేర్పించి, గ్రామంలో రైతు మహాసభలు నిర్వహించి వారిని చైతన్యపరుస్తూ గ్రామంలో సహకార సంఘాలను ఏర్పాటు చేసి సమాజానికి అవసరం అయిన యువతను తన గ్రామం నుండి తయారు అయ్యేలా చేసిన గొప్ప ధైర్యవంతుడు అణభేరి. హైదరాబాద్ సంస్థానంలో నిజాం నవాబుల ఆగడాలు రోజురోజుకు పెట్రేగిపోతున్న రోజుల్లో భూస్వామ్య వ్యవస్థ పై రజాకారుల ఆగడాలపై గ్రామాల్లో పటేల్ పట్వార్ ఆధిపత్యాన్ని ఎదరించడానికి ముందుకు వచ్చాడు. సాయుధ రైతాంగ పోరాటానికి రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, ముగ్దూం మోహియుద్దీన్ లు పిలుపనివ్వడంతో వందలాదిమంది యువకులు దళాలుగా ఏర్పడి ఉద్యమించడానికి ముందుకు రావడంతో వారందరికీ అనభేరి ప్రభాకర్ రావు నాయకత్వం వహిస్తు, వివిధ ప్రాంతాలలో దళాలకు శిక్షణ ఇస్తూ ఎప్పటికప్పుడు వినూత్న ప్రణాళికలతో ముందుకెళ్ళేవాడు. హైదరాబాద్ సంస్థానంలోని రజాకార్ పోలీసులు ప్రజలను పట్టి పీడిస్తూ, పన్నులు వసూలు చేస్తూ, మహిళలను వివస్త్రలను చేసి అత్యాచారాలకు ఒడిగడుతుంటే చూస్తూ ఊరుకోక చావుకు ఎదురెళ్లి నిజాం ఆధిపత్యాన్ని ప్రశ్నించడం కోసం, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఉవ్వెత్తున సాగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అనగారిన వర్గాలకు, పీడిత ప్రజలకు, మహిళలకు అండగా నిలిచి నిజాం నవాబు రజాకార్లకు వ్యతిరేఖంగా ఉద్యమించిన యువకుడు అనభేరి.

1948 మార్చి 14 న అనభేరి ప్రభాకర్ రావు, సింగ్ రెడ్డి భూపతి రెడ్డి ల దళం హుస్నాబాద్ కు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న మహమ్మదాపూర్ గ్రామంలో భోజనం చేస్తుండగా ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో రజాకార్ పోలీసులు చుట్టుముట్టడంతో దళమంతా గ్రామ సమీపాన గల గుట్టల వైపు పరిగెత్తగా రజాకార్లు కాల్పులు జరపగా దళ సభ్యులు ఒక్కొక్కరుగా మరణిస్తుంటే రజాకార్లపై అనభేరి ప్రభాకర్ రావు కాల్పులు జరుపుతూ తప్పించుకొనే క్రమములో దళం లోని ముఖ్యసభ్యులతో పాటు అసువులు బాసారు.స్వాతంత్ర్యం కోసం, హైదరాబాద్ సంస్థానంలోని నిజాం సర్కారుకు వ్యతిరేకంగా తాడిత, పీడిత ప్రజలకు అండగా నిలిచి వీరోచితంగా పోరాడి తన ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన అనభేరి ప్రభాకర్ రావు వర్ధంతిని ప్రతి సంవత్సరం మహ్మదాపూర్ గుట్టల్లో అమరవీరులను స్మరిస్తూ జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.నిజాం నుంచి మరియు రజాకార్ల నుంచి తెలంగాణను విముక్తి చేయడమే జీవిత లక్ష్యంగా, తెలంగాణలో విప్లవోద్యమానికి కొత్త విధానాన్ని అందించిన ప్రభాకరరావు తెలంగాణ రాష్ట్ర గెరిల్లా నాయకుడు గా చిరస్మరణీయుడు.

**గడప రఘుపతిరావు సామాజిక విశ్లేషకులు**
**9963499282**

# రావూస్ పాఠశాలను సీజ్ చేయాలి..!

- **విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసిన వివిధ విద్యార్థి సంఘాలు**




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** నిబంధనలకు విరుద్ధంగా పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న రావూస్ పాఠశాల బస్సులను సీజ్ చేయాలనీ, పాఠశాలను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ పీ.డీ.ఎస్.యు, ఎస్ఎఫ్ఐ, డి.ఎస్.యు, డీబీఎఫ్ సంఘాల నాయకులు సిద్దిపేట జిల్లా రవాణా శాఖ అధికారికి మరియు ఎంఈవో లకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీ.డీ.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి ప్రశాంత్ మాట్లాడుతూ డ్రైవర్ నిర్లక్ష్యం మరియు పరిమితికి నుంచి విద్యార్థులను తరలిస్తుండగా మొన్న చిన్నకోడూరు వద్ద రావు ప్రైవేటు పాఠశాల బస్సు బోల్తా పడిందని, ఈ ఘటనలో ఐదు మంది విద్యార్థులు గాయాలపాలయ్యారని అన్నారు. ఆర్టిఓ, విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే తరచు ఇలాంటి ఘటనలు జరుగుతున్నట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మొన్న జరిగిన ఘటనలో ఒక పాఠశాల బస్సులో మరొక పాఠశాలకు చెందిన విద్యార్థులను ఎక్కించుకుని తరలించారు. ఈ విధంగా చేయడం ప్రభుత్వ నిబంధనలకు పూర్తి విరుద్ధమన్నారు.అదే విధంగా బురుజు వద్ద కమర్షియల్ బిల్డింగ్ లో రావూస్ పాఠశాల నిర్వహిస్తున్నారని గతంలో ఎన్నోసార్లు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేసిన కనీస చర్యలు తీసుకోలేదని మండిపడ్డారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు బురుజు వద్ద నిర్వహిస్తున్న పాఠశాలను సీజ్ చేయాలని ఎంఈవో ప్రభాకర్ రెడ్డిని కోరారు. ఇట్టి విషయం పై ఆర్టీవో అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి గ్యార గణేష్, ఎస్.ఎఫ్. ఐ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను,అముదాల రంజిత్ రెడ్డి, ధర్మ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా కన్వీనర్ కాసర్ల యాదగిరి, డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం




**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం యంచ గ్రామంలో బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యంచ గ్రామంలో 70 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 20 మందికి కంటి సమస్యలు ( మోతి బిందు ) నిర్ధారణ అయినట్లు క్యాంప్ ఇంచార్జ్ టి హనుమంతురావు పేర్కొన్నారు. కంటి సమస్యలు నిర్ధారణ అయినవారికి బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత మోతి బింధు ఆపరేషన్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆస్తమాల అసిస్టెంట్ అజయ్, సిబ్బంది రఫిక్, మహతి, అంకిత్, గ్రామపంచాయతీ కార్యదర్శి సుధారాణి, గ్రామపంచాయతీ కారోబార్, గ్రామ వి డి సి ప్రెసిడెంట్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# వర్మీ కంపోస్టు తయారీపై రైతులకు శిక్షణ తరగతులు



**చట్టం, ముధోల్ :** నిర్మల్ జిల్లా ముధోల్ మండలం లోని హెడ్ బిడ్ చించాల వెంకటాపూర్ తండా తారోడ గ్రామాల రైతులకు వర్మి కంపోస్ట్ తయారీ ఉపయోగాల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. వర్మి కంపోస్టులు తయారీ అదేవిధంగా నాడం కంపోస్టు వాడకంపై రైతులకు కొరకు పెస్టిసైడ్ మందులు వాడకుండా రైతు ఉపయోగించే ఆవుపేడ గేదె పేడ వ్యర్థ పదార్థాలతో వానపాములతో తయారు చేసే ఎరువులను వాడి నాసిరకం పదార్థాలు కాకుండా నేటి సమాజంలో మానవులు బతకటానికి షుగర్ బీపీ ఇలాంటి వ్యాధులు రాకుండా ఉండటానికి సేంద్రియపు ఎరువులను వర్మి కంపోస్ట్ ఎరువులను వాడి ప్రజలు జబ్బుల బారిన పడకుండా ఉండాలని ఉద్దేశంతో గ్రామీణ అభివృద్ధి సంస్థ కె వి కె వారి సౌజన్యంతో అవగాహన సదస్సు కొరకు పాటు ట్రైనింగ్ ఇచ్చి రైతులు ఎలా ఉండాలి ఏ రంగాల ముందు పోవడానికి అవకాశం కల్పిస్తుంది నీటి సమాజంలో రోజుకు 0.20 బతుకుతున్నారు విత్తనము నెలలో వేసినప్పటినుండి తిరిగి విత్తనం వచ్చేవరకు రసాయన ఎరువులు రసాయన మందులతో పిచికారి చేస్తూ ప్రజల జీవితాలతో నాటకం ఆడుతున్నటువంటి కంపెనీలను శాస్తి పలికాలని కంపోస్టులు వాడుతూ ప్రజల 100 సంవత్సరాలు జీవించాలని దీనిపై అవగాహన సదస్సు నిర్వహించడానికి గ్రామీణ అభివృద్ధి సంస్థ ఎన్ఆర్ఈజీఎస్ సౌజన్యంతో రాబోయే త్వరలో 13 నుంచి 27 తారీకు వరకు అవగాహన సదస్సులు ట్రైనింగ్ నిర్వహిస్తూ ముధోల్ కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త గారి ఆధ్వర్యంలో ట్రైనింగ్ లిస్టు ప్రోగ్రాములు స్టార్ట్ చేస్తున్నారు. ఇట్టి కార్యక్రమంలో శివకుమార్ జిల్లా ప్రాజెక్ట్ ట్రైనింగ్ మాస్టర్ సౌమ్య రమేష్‌గురు చరణ్ శీర్ష ఏపీవో ముధోల్ సూర్యకిరణ్ సి సి గ్రామ క్షేత్ర సహాయకులు గ్రామాల రైతులు విట్టల్ యాదవ్ గురుప్రసాద్ యాదవ్ శ్రీకాంత్ రెడ్డి అంజు సూర్యం రెడ్డి శ్రీధర్ నాలుగు గ్రామాలకు చెందిన రైతులతో పాల్గొనడం జరిగినది

# మహబూబ్ నగర్ జిల్లాలో కోటి తలంబ్రాల దీక్ష

- **గజ్వేల్ కేంద్రంగా తెలంగాణ వ్యాప్తంగా పాల్గొంటున్న భక్తులు -**
- **ఈ జగమంతా రామమయమే అని చాటుతున్న భక్తులు -**



**చట్టం, సిద్దిపేట (దుబ్బాక) :** సిద్దిపేట జిల్లా గజ్వేల్ కేంద్రంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కోటి తలంబ్రాల దీక్ష శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ నిర్వహిస్తుంది. అందులో భాగంగా రామకోటి పిలుపు మేరకు గురువారంనాడు మహబూబ్ నగర్ జిల్లా నవపేట మండలం పట్టణంలోని శ్రీ కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో కోటి తలంబ్రాల దీక్ష కార్యక్రమం నిర్వహించారు. శ్రీ వాసవి సేవా సమితి జాతీయ అధ్యక్షులు పూరి సురేష్ శెట్టి. భక్తులందరు రామనామ స్మరణ చేస్తూ గోటితో వడ్లను ఒలిచి వారిలో ఉన్న రామభక్తిని చాటుకున్నారు. మొదటి సారిగా మా గ్రామానికి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ద్వారా భద్రాచల రామయ్య తలంబ్రాలు రావడం మేము పాల్గొనడం మా అదృష్టం అని భక్తులు కొనియాడారు.

# శిశు మందిరాలు సంస్కృతికి నిలయాలు



**చట్టం, భైంసా :** భైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ గుజిరిగల్లి భైంసా పాఠశాలలో గురువారం టీం ఆశ్రయ (టీం ఆశ్రయ) ఫౌండేషన్ కు చెందిన కేదారినాథ్ శరణ్య రూ.50,000 విలువైన ఎల్.ఈ.డి (ఎల్ఈడి) టీవీ ను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది ఠాకూర్ రవీందర్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, ఎల్ఈడి టీవీలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెక్నాలజీ వినియోగం ద్వారా విద్యార్థులకు తెరపాఠం పరిపుష్టమవుతుందని, బోధనలో చిత్రాలు, వీడియోల ద్వారా సమగ్ర అవగాహన కల్పించడం విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా అత్యాధునిక సాంకేతిక పద్ధతుల ద్వారా బోధన విద్యార్థులకు త్వరగా నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. అంతేకాకుండా, శ్రీ సరస్వతీ శిశు మందిరాలు క్రమశిక్షణకు నిలయాలని, విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుండాలని, విలువలతో కూడిన విద్య అందించడం ద్వారా సమాజంలో ఆదర్శంగా నిలుస్తున్నాయని దేశ సనాతన సంస్కృతికి నిలయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విభాగ్ సహ కార్యదర్శి సరుకొండ దామోద, పాఠశాల నిర్వాహక సభ్యులు నూకల సురేష్, శివకుమార్ బచ్చు వార్, బన్నెల్లి సుదర్శన్, పి. కాశీనాథ్, జిలకరి రాజేశ్వర్, దర్బార్ శ్రీశైలం, సాయినాథ్ గుజ్జులవార్, గుజ్జులవార్ లక్ష్మణ్, ప్రాంత సంగీత ప్రముఖ్ సాయినాథ్ గారు, పాఠశాల ప్రధానాచార్యులు గంగాధర్, పోషకులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. అంతేకాదు, టీం ఆశ్రయ బృందానికి, విద్యార్థుల తల్లిదండ్రులకు, అధికారులకు అభినందనలు తెలిపారు. సేవా గుణాన్ని అలవర్చుకోవడం ద్వారా సమాజ సేవను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలి అనే సందేశాన్ని వక్తలు అందరికీ అందించారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శుక్రవారం
14.03.2025



# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ ఎదుట ధర్నా...

- **విద్యారంగానికి 30% నిధులను కేటాయించాలని డిమాండ్**
- **ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బత్తుల అభిషేక్ భాను**




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందని, విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం చేయడంలో గత ప్రభుత్వ వైఖరినే ఈ ప్రభుత్వం కూడా అవలంబిస్తుందని ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బత్తుల అభిషేక్ భాను ఆముదాల రంజిత్ రెడ్డి అన్నారు గురువారం రోజున కలెక్టరేట్ ఎదుట ధర్నా అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలని, పెండింగ్ స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఏడాది విద్యారంగానికి బడ్జెట్ కేటాయింపుల్లో అన్యాయం జరుగుతుందన్నారు. గడిచిన పదేళ్లలో టిఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించిందని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే విద్యారంగాన్ని అభివృద్ధి పరుస్తాం సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన మాటను అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న అమలు చేయడం లేదన్నారు. పెండింగ్స్ స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వేలాది కోట్ల రూపాయలు ఉన్నాయని వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. ఒకవైపు కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్నారని వారు పేర్కొన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులు అద్దె భవనాలల్లో కాలం వెళ్ళదీస్తున్నారని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిధులను పెంచి విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని వారు డిమాండ్ చేశారు. యూనివర్సిటీలలో ఖాళీగా ఉన్న ప్రొఫెసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ నియమించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అన్నారు. ఇప్పటివరకు రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేదని స్వయానా ముఖ్యమంత్రి ఆ బాధ్యత నిర్వర్తిస్తున్నప్పటికీ విద్యారంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. విద్యారంగాన్ని విద్యార్థులను విస్మరించిన గత ప్రభుత్వాలు అధికారాన్ని కోల్పోయాయని గుర్తుచేశారు. ఇప్పటికైనా రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని లేనిపక్షంలో గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కోనేరు ప్రవీణ్ కుమార్ జిల్లా నాయకులు ముత్యం, సాయికుమార్, హర్షవర్ధన్, నవదీప్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల రచనలు భావితరాలకు మార్గదర్శకం

- **మొల్ల జయంతిని అధికారికంగా ప్రకటించాలి – మానపాటి ప్రదీప్ కుమార్**
- **తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా కుమ్మరి మొల్ల జయంతి వేడుకలు**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** మహాకవయిత్రి కుమ్మరి మొల్ల జయంతిని తెలంగాణ బీసీ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం షాద్ నగర్ పట్టణంలో బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్, యువత విభాగం అధ్యక్షులు ఏవీఎం శ్రీధర్ వర్మల ఆధ్వర్యంలో మొల్ల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మానపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ...సంస్కృత రామాయణాన్ని తేటతెలుగులో పద్యకావ్యంగా మలచి 'కందరామాయణం' రూపంలో మనకు అందించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. కవయిత్రి మొల్ల రాసిన కందరామాయణం తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిందని, ఆమె రచనలు తెలుగు భాషకు గర్వకారణమని పేర్కొన్నారు.మొల్ల పద్యాలలో తెలుగు పలుకుబడులు, సామెతలు, చమత్కారాలతో కూడిన వ్యాకరణ శైలిని అందించడం ద్వారా పాఠకులకు అర్థవంతమైన అనుభూతిని అందించారని వివరించారు. మొల్ల జయంతిని అధికారికంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు.బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు క్యాసెట్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. కవయిత్రి మొల్ల రచనలు భావితరాలకు స్ఫూర్తిదాయకం అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షులు శ్రీధర్ వర్మ మాట్లాడుతూ.. మహనీయుల రచనలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తున్నాయని ఆమె సేవలను స్మరించుకున్నారు.

ఈ కార్యక్రమంలో బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొడిచెర్ల యాదయ్య, శేఖర్ గౌడ్, రాజేష్, శ్రీకాంత్, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతీ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;**ఎల్లారెడ్డి మండలం సబ్దల్పూర్గ్రామానికి చెందిన గడ్డం పోచయ్య హోలీ పండుగ సందర్భంగా మటన్ తీసుకెళ్లేందుకు ఎల్లారెడ్డికి వచ్చారు. మటన్ తీసుకొని తిరిగి వెళుతుండగా, గాంధీ చౌక్ వద్ద ముందు నుండి ఆటో అతివేగంగా వచ్చి పోచయ్యను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆయన తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. కుటుంబ సభ్యులు హైదరాబాద్ కు చికిత్స నిమిత్తం తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆయన మృతిచెందారు. ఈ ఘటనపై మృతుని అన్న కుమారుడు గడ్డం లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బొజ్జ మహేష్ కుమార్ తెలిపారు.

## ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు




**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;**ఒంటిపూట బడులు.. ఉత్తర్వులు జారీ తెలంగాణలో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉ.8 నుంచి మ. 12.30 గంటల వరకు స్కూళ్లు నడవనున్నాయి. పదో తరగతి పరీక్ష కేంద్రాలున్న స్కూళ్లలో ఒంటి గంట నుంచి సా. 5 వరకు తరగతులు నిర్వహిస్తారు. అటు ఏపీలోనూ ఎల్లుండి నుంచి ఒంటిపూట స్కూళ్లు ప్రారంభం కానున్నాయి.

## నిబంధనలు పాటించకుంటే చర్యలు..



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు.నంబర్ట్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

గురువారం పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా, నర్సన్నపల్లి వద్ద వాహనాల తనిఖీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ర్యాష్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విషయమై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్, సీట్బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం మత్తులో వాహనాలు నడుపవద్దని, తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు.

## గ్రామాల్లో ఘనంగా కామదహనం వేడుకలు




**చట్టం నారాయఖేడ్ ప్రతినిధి;** సంగారెడ్డి జిల్లా నారాయఖేడ్ నియోజకవర్గం పలు మండలాల్లో బుధవారం పలు గ్రామాల్లో గురువారం అన్ని గ్రామాలలో కామదహన వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. గత కొన్ని దశాబ్దాల నుండి హిందూ సాంప్రదాయ ప్రకారం ఆనవాయితీగా వస్తున్న ఈ హోలీ పండుగలు భాగంగా కామదహనం చేయడం అన్ని గ్రామాల్లో ఒక మంచి పండుగ జరుపుకోవడం సంతోషకర విషయం అని పలువురు చెబుతూ ఉంటారు. అంతకుముందు గ్రామంలో పిడికెలు పాత బట్టలు చెట్టుకొమ్మలు పత్తి పంటల, చెట్లు, తోగారి కట్టెలు, పలు రకలైన చెట్ల కొమ్మలు తదితర రకాల చెట్లను పోగుచేసి ఆనవైతిగా గ్రామ పెద్దమనిషి నేతలు నేత్రపర్వంగా భాజభాజల మధ్య కామదానం చేస్తారు. అనంతరం కొందరు కామదానం కాలుస్తుండగా ఒకరినొకరు కాజ్జీరు పండ్లు కుదుకలు తీసుకుంటూ అట్టహాసంగా ఉత్సాహంతో జరుపుకుంటారు అనంతరం ఉదయం హోలీ పండుగ వివిధ రంగురంగుల రసాయనక పదార్థాలు తోపాటు మోతుక పువ్వుల రంగులను తయారుచేసి ఒకరినొకరు చెల్లుకుంటూ అలింగణం చేసుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా హోలీ కామదానం పండుగను జరుపుకుంటారు. కజ్జీరు పండ్లు ఇంట్లో అమ్మమ్మలు మనుమరాళ్లకు మనుమళ్లకు వెయ్యాటం అనవయితీగ వస్తుంది

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

- **మౌళిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**
- **ప్రతి ఒక్కరిపై 2లక్షల రూపాయల అప్పు చేసిన కేసీఆర్**
- **బిఆర్ఎస్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరు**
- **సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్**



**చట్టం సిద్ధిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ పార్టీ తోనే గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గ్రామాల అభివృద్ధి పై దృష్టి పెట్టలేదని కనీసం పట్టించుకున్న పావన పోలేదని అన్నారు. అప్పుల రాష్ట్రంగా మార్చిన తెలంగాణను అప్పులు చెల్లిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకు తీసుకు వెళుతున్నారని అన్నారు. పది సంవత్సరాలలో కల్వకుంట్ల కుటుంబం తప్ప ఏ ఒక్క వర్గానికి కూడా న్యాయం జరగలేదని అన్నారు. లక్షల కోట్లు అప్పు చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి ఒక్కరిపై 2 లక్షల రూపాయల అప్పు భారాన్ని మోపారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్న అన్నింటిని ఓర్పు సహనంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి బాట పట్టిస్తున్నారని అన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో అన్యాయానికి గురైన గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు గాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్దపేట వేస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజల సమస్యలు తెలుసుకుని బీటీ రోడ్లకు నిధులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేటాయించారని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చేందుకు ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ కృషి చేశారని వారికి ధన్యవాదాలు తెలిపారు. నా వల్లే బీటీ రోడ్లకు నిధులు వచ్చాయని మాజీ మంత్రి హరీష్ రావు చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరని మీరు ఏన్ని అబద్ధాలు చెప్పినా ప్రజలు మిమ్మల్ని పట్టించుకోరని అన్నారు. మరో 10 ఏళ్ల పాటు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజలు దీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి గ్యదారి మధు. పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నజ్జు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాలను ఆకస్మికంగా అర్ధరాత్రి తనిఖీ చేసిన రామగుండం సీపీ



**చట్టం రామగుండం కమిషనరేట్:** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని ప్రాంతం యందు రాష్ట్రంలో నలుమూలల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇక్కడ వచ్చి నివసిస్తూ సింగరేణిలో ఫర్టిలైజర్ లో ఎన్టిపిసి పవర్ ప్లాంట్ యందు పనిచేస్తూ జీవిస్తారు.ఇక్కడ వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉంటారు కాబట్టి వారి యొక్క జీవనశైలి అనేది వేరువేరుగా ప్రత్యేకంగా కొనసాగుతూ ఉంటుంది. అంతేకాకుండా వేర్వేరు రాష్ట్రాలు ఒడిశా బీహార్ ఉత్తరప్రదేశ్ రాజస్థాన్ చతిస్గడ్ మధ్యప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పనులు చేస్తూ ఉంటారు. ఇలాంటి ప్రదేశంలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబటి కిషోర్ ఝా రాత్రి సమయంలో సుమారు 12 గంటల సమయంలో అర్ధరాత్రి సిబ్బందితో సంయుక్తంగా సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్, సేవన్ ఎల్ పి, 5 ఇంక్లైన్ ఏరియా సి ఎస్ పి ఏరియాలను ఆకస్మికంగా తనిఖీ చేసి చెక్ చేయడం జరిగింది.ఈ ప్రదేశాలలో బొగ్గును అక్రమంగా తీసుకోవడం గంజాయిని సేవించడం దొంగిలించడం ఇనుప వస్తువులను సింగరేణి సంబంధించిన వాటిని దొంగిలించడం లాంటి చేస్తూ ఉంటారు అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడం కోసం సిపి, పెద్దపల్లి డీసీపీ, గోదావరిఖని ఏసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. స్వయంగా తిరిగి ఇక్కడ ప్రాంతాల గురించి అడిగి తెలుసుకుని ఇక్కడ జరిగే చట్టావ్యతిరేకమైన చర్యల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించినైనది. రామగుండం సిపి వెంట పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, లింగమూర్తి గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐలు,సిబ్బంది స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

## సంఘటన జరిగిన తక్షణమే స్పందించాలి పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా



**చట్టం రామగుండం కమిషనరేట్:**రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ఐ లతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క అధికారి మీ వ్యక్తిగత జీవితానికి, మీ సిబ్బంది జీవితాలకు విలువనివ్వాలి. సిబ్బందితో మాట్లాడి దర్బార్ లాంటివి నిర్వహిస్తూ ఏదైనా సమస్యలు ఉంటే వారికి పెద్దలాగా ఉండి పరిష్కరించాలి. క్రమశిక్షణ, నిబద్ధత తో కష్టపడి సరైన మార్గంలో విధులు నిర్వహించిన్నప్పుడు గుర్తింపు వస్తుంది తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు త్వరితగదిగిన స్పందించి వ్యక్తిగతంగా సంఘటన ప్రాంతానికి వెళ్లాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నట్లయితే విలువైన సమాచారం అనేది దొరుకుతుంది . మంచి పని అనేది ఒకేసారి చేయడం కాకుండా నిరంతరం కొనసాగించాలి. మనం చేసే మంచి పని భవిష్యత్తు తరాలు గుర్తించేలా చేయాలి. ఏదైనా మంచి పని చేసినప్పుడు రివార్డుతో అభినందించడం జరుగుతుందన్నారు మొట్టమొదటిగా స్వీయ రక్షణ పాటించాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఒంటరిగా వెళ్లకూడదు ఎవరైనా ఒకరు తోడుగా ఉండాలి. ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి. ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా సమయం వృధా చేయడం పెద్ద తప్పు అవుతుంది. మీ సంకల్ప, నిబద్ధత మీకు గౌరవాన్ని ఇస్తుంది.

## చింతకుంట గ్రామంలో ప్రీమియర్ లీగ్



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో CPL చింతకుంట ప్రీమియర్ లీగ్ క్రికెట్ లో భాగంగా ఐదు జట్ల క్రీడాకారులకు వర్ని ఉమ్మడి మండలాల వ్యవసాయ కమిటీ మార్కెట్ డైరెక్టర్ వంగసాయ గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్రీడాకారులకు క్రీడా స్ఫూర్తి నింపడానికి వంగసాయ గౌడ క్రీడాకారులకు టీ షర్టులను పంపిణీ చేయడం జరిగింది, ఇలాగే క్రీడాకారులకు ఎల్లప్పుడు క్రీడాస్ఫూర్తిని నింపాలని క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కోర్వ రవి, మాజీ ఉప సర్పంచ్ నాగుల స్వామి, యూత్ నాయకులు ఈరపురం గంగాధర్, శ్రీకాంత్ గౌడ్, క్రీడాకారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శంభో లింగేశ్వర ఆలయంలో హుండీ లెక్కింపు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజాంబాద్ నగరంలోని శ్రీ శంభులింగేశ్వర స్వామి దేవస్థానం నందు గురువారము రోజున హుండీ లెక్కింపు నిర్వహించారు, హుండీ ఆదాయం ఈ కింది విధముగా

| | |
|---|---|
| **నోట్లు** | **95,755=00** |
| **నాణెములు** | **14,060=00** |
| **మొత్తం:** | **1,09,815=00** |

అక్షరాల ఒక్క లక్ష తొమ్మిది వేయిల ఎనిమిది వందల పదిహేను రూపాయలు వచ్చినవి ఈ హుండీ లెక్కింపు దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు పర్యవేక్షణలో మరియు ఆలయ కార్య నిర్వహణఅధికారి N.రాములు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో విష్ణు సహస్రనామ భక్తులు మరియు Jr.Asst కిశోర్ అర్చకులు రాజ్ కిరణ్ ,రఘ్ రాం వ్యాసం సిబ్బంది తానీష్ భక్తులు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫ్యూచర్ లైన్ స్కూల్లో ఘనంగా హోలీ సంబరాలు



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** ఫ్యూచర్ లైన్ స్కూల్లో గురువారం హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల డైరెక్టర్ ప్రియాంక, స్వప్న మాట్లాడుతూ.. హోలీ పండుగను ఒక్కరిని ఒక్కరు రంగులు చల్లు కోని హెూలీ పండుగను నిర్వహిస్తారు. హోలీ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, నృత్యాలు చేస్తూ పండుగను జరుపుకున్నారు. ఉపాధ్యాయి నులు గౌతమి, లావణ్య, శ్రీలత, సంధ్య రాణి, సునిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## గోపాలమిత్ర మార్గాడి వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన సహచర ఉద్యోగులు

- **ఉమ్మడి జిల్లా ఉద్యోగులు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేత**



**చట్టం న్యూస్,శివ్వంపేట;** ఉమ్మడి జిల్లాలోని సిద్దిపేట మండలంలో పశుసంవర్ధక శాఖలో గోపాలమిత్రగా విధులు నిర్వహిస్తూ మృతి చెందిన మార్గాడి వెంకట్ రెడ్డి, కుటుంబాన్ని గురువారం నాడు సిద్ధిపేట మెదక్ సంగారెడ్డి జిల్లాలకు చెందిన గోపాలమిత్ర ఉద్యోగులు పరామర్శించి అధైర్యపడవద్దని ధైర్యం కల్పించారు. పశుసంవర్ధక శాఖలో మార్గాడి వెంకటరెడ్డి, గోపాలమిత్రుడిగా చక్కని విధులు నిర్వర్తించారు. ఈరోజు మనం దరిలో లేకపోవడం చాలా బాధాకరమని మెదక్ జిల్లా గోపాలమిత్ర అధ్యక్షులు పల్లెపాటి అశోక్ మాట్లాడుతూ విచారం వ్యక్తం చేశారు. మృతుడు మార్గాడి వెంకటరెడ్డి కుటుంబాన్ని ప్రభుత్వం కూడా ఆదుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ఉమ్మడి మెదక్ జిల్లా తరపున బాధిత కుటుంబానికి లక్ష రూపాయలు. ఆర్థిక సాయం అందజేయడం జరిగిందని పల్లెపాటి అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా గోపాలమిత్ర అధ్యక్షులు సింగం రాజు యాదవ్, రాష్ట్ర సలహాదారులు శ్రీరాములు, సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షులు పల్లెపాటి అశోక్, మెదక్ జిల్లా సలహాదారులు సారా రామస్వామి, సూపర్వైజర్ అబ్దుల్ సత్తార్, గోపాలమిత్రులు గౌరీ శంకర్, కే చంద్రశేఖర్, ఆంజనేయులు, ఎస్ శ్రీనివాస్, కృష్ణ, దేవరాజ్, తిరుపతిరెడ్డి, నర్సింలు, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం

- **ఎదుటివారికి ఇబ్బంది కలిగించవద్దు, మహిళల పట్ల మర్యాదగా ఉండాలి**
- **పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ ఝా**



**చట్టం రామగుండం కమిషనరేట్:** ఎదుటివారికి ఇబ్బంది కలిగించకుండ , మహిళల పట్ల మర్యాదగా ఉంటూ సంప్రదాయ పద్ధతుల్లో హోలి జరుపుకుందామని రామగుండము పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హోలీ పండుగ సందర్భంగా రామగుండము పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హోలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హోలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ప్రధానముగా బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హోలీ పండుగను సజావుగా జరుపుకొనేందుకు రామగుండము పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

## హోలీ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

- **జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** హోలీ వేడుకలను ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా జరుపుకోవాలని రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం, పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, బలవంతంగా రంగులు చల్లిన, గొడవలు సృష్టించిన కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. హోలీ వేడుకల సందర్భంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని. యువకులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ద్విచక్ర వాహనాలపై ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ ఇబ్బందులకు గురి చేసిన , చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని మైనర్ డ్రైవింగ్ చేసే వారిని పట్టుకుని వాహన యజమానులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. హోలీ వేడుకలు ముగిసిన తరువాత స్నానాల కోసం అదిక నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు అని సూచించారు. పండుగ వేళ ఇతరులపై బలవంతంగా రంగులు వేసిన, గొడవలు పడినా, అసత్య ప్రచారం చేసినా, ఇతరుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన, మహిళలను వేదింపులకు గురిచేసిన కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేయడం జరుగుతుందని, తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని ఎస్పి విజ్ఞప్తి చేశారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# ఎస్,ఎఫ్,ఎస్ స్కూల్ బస్ డ్రైవర్ నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపెట గ్రామ శివారులో కోరుట్లకు చెందిన ఎస్, ఎఫ్, ఎస్ స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా బస్సు నడుపుతూ మొగుళ్ళ ఎర్రన్న అనే వృద్ధుడిని ఢీకొట్టగా తీవ్ర గాయలపాలు కావడంతో స్థానికులు హుటాహుటిన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఎస్, ఎఫ్, ఎస్ స్కూల్ యాజమాన్యాన్ని నిలదీయగా తమకు తెలియదని స్కూల్ యాజమాన్యం బదులివ్వడంతో తన తండ్రి మృతికి కారణమైన వాళ్లపై చర్యలు తీసుకోవాలని ఎర్రన్న కొడుకు గంగమల్లయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని అన్నారు.

# ఘనంగా తీర్థయాత్రలు



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల కప్పల వాగు సమీపంలో గల మోక్షనందా ఆశ్రమంలో 41వ రోజుల హనుమాన్ దీక్ష స్వాములు, తీర్థయాత్రలు వరంగల్ వేయి స్తంభాల గుడి, భద్రకాళి దేవాలయం, రామప్ప, సమ్మక్క సారక్క, భద్రాచలం, పర్ణశాల, అన్నవరం సత్యనారాయణ స్వామి, విజయవాడ కనకదుర్గ, యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి, స్వర్ణ గిరి వెంకటేశ్వర దేవాలయం, కొమురవెల్లి మల్లన్న, దేవాలయ దర్శనాలు విజయవంతంగా, ముగిశాయి. దీంతో స్వాములు ఆనందం వ్యక్తపరిచి, తమరి యొక్క పూజాభిషేకాలను, ఘనంగా జరుపుకొని తిరిగి ఆశ్రమానికి బయలుదేరారు. ఇట్టి కార్యక్రమంలో తోట నరసయ్య, నీలం గంగాధర్, పాల వెంకన్న, బుచ్చన్న, రూపాల లింగం, బందెల రాజన్న, బోదిరే శీను, తోట గంగాధర్, పీక లింబాద్రి, తదితరులు తీర్థయాత్రలో పాల్గొన్నారు.

# మనిషి ఎముకలు పుర్రె లభ్యం



**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం బినోల గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో గురువారం మనిషి ఎముకలు, పుర్రె లభ్యమైనట్లు నవీపేట్ ఎస్సై వినయ్ పేర్కొన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాంధీ నగర్ గ్రామానికి చెందిన షేక్ పాషా అనే వ్యక్తి గాంధీనగర్ గ్రామం పక్కన బినోల శివారులోని అటవీ ప్రాంతంలో మనిషి ఎముకలు, పుర్రె కనిపించాయి. వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించాడు. అక్కడికి చేరుకున్న గ్రామస్తులు పుర్రె, ఎముకలు, దవడ ఎముకలు, మనషివే అని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న పోలీసులు గాంధీనగర్ గ్రామపంచాయతీ కారోబార్ చింతల మురళి, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# హానికరమైన రంగులు వాడొద్దు



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** హోలీ పండుగను ఆనందంగా సురక్షితంగా జరుపుకోవాలని ఎస్పీ రాజేష్ చంద్ర పేర్కొన్నారు. గురువారం ప్రకటన విడుదల చేశారు. శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే చర్యలు, మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని సూచించారు. ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హోలీ జరుపుకోవాలన్నారు

**హానికరమైన రంగులువాడొద్దు..**

హానికరమైన రసాయనాలున్న రంగులను వాడవద్దని, బలవంతంగా రంగులు విసరడం నిషేధమని స్పష్టం చేశారు. అవతలి వ్యక్తి అనుమతి లేకుండా రంగులు పూయడం, శారీరక, మానసిక వేధింపులకు గురిచేయడం నేరమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబరుకు కాల్ చేయాలని, చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని ఎస్పీ సూచించారు.

# జడ్జిని కలిసిన ఎస్పీ రాజేష్ చంద్ర



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;** ఎస్పీ రాజేష్ చంద్ర గురువారం కామారెడ్డి జిల్లా జడ్జి వీఆర్ఆర్ వరప్రసాద్ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కోర్టులో కలిసి మొక్కను అందజేశారు. అనంతరం జడ్జితో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ముఖ్యంగా జిల్లావ్యాప్తంగా కోర్టులో పెండింగ్లో ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు.

# ఎల్లారెడ్డి డీఎస్పీ బదిలీ



**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు బదిలీ అయ్యారు. డీజీపీ ఆఫీస్కు అటాచ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఎల్లారెడ్డిలో రెండేళ్ల తొమ్మిది నెలలు విధులు నిర్వహించిన ఆయన శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేశారు. కాగా సూర్యాపేట సైబర్ క్రైం డీఎస్పీగా పనిచేస్తున్న శ్రీనివాస్ ఎల్లారెడ్డికి రానున్నారు. ఈయన గతంలోనూ కామారెడ్డి జిల్లాలో పనిచేశారు.

# కెనరా బ్యాంక్ ఆఫ్ వారి ఆధ్వర్యంలో కళాబృందంతో ప్రజలకు అవగాహన



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ ;** కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండలం సంగం గ్రామంలో గురువారం రోజు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఆదేశాలు కెనరా బ్యాంక్ వారి సౌజన్యంతో, ఎస్ ఎస్ టి, ఎన్జీవో, బాన్సువాడ, ఆర్థిక అక్షర సత్య కేంద్రం వారు బ్యాంకుల్లో, పోస్ట్ ఆఫీస్ లలో, ఉండే ఇన్సూరెన్స్ పథకాల గురించి బ్యాంక్ ఖాతా, ఇన్సూరెన్స్ సేవింగ్ డిజిటల్ పేమెంట్స్, ఏటీఎం వాడకం పట్ల సుకన్య సమృద్ధి, ఖాతా అటల్ పెన్షన్ యూజా పట్ల, సైబర్ క్రైమ్ ఆన్లైన్ బసరాపట్ల జాగ్రత్తల పై కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో, కెనరా బ్యాంక్ దుర్కీ, ఫీల్డ్ ఆఫీసర్ సచిన్, కౌన్సిలర్ బాలకృష్ణ, పర్వయ్య, అనుదీప్, మాజీ ఎంపీపీ, గ్రామ పెద్దలు గ్రామస్తులు, యువకులు, రాజా ది బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో ఒంటిపూట బడులు నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించింది. ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలల్లో ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట తరగతులు నిర్వహించనున్నారు. ఉదయం 8 గం. నుంచి మధ్యాహ్నం 12:30 గం. వరకు తరగతులు జరగనున్నాయి. 10వ తరగతి పరీక్షలు జరిగే కేంద్రాల్లో మాత్రం మధ్యాహ్నం తరగతులు నిర్వహించనున్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి-ఎమ్మార్పీఎస్ డిమాండ్

- **నాలుగో రోజు చేరుకున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష**
- **మాదిగలను మోసం చేస్తే కాంగ్రెస్ భవిష్యత్తు గల్లంతవుతుంది.**
- **పెంటనోళ్ల నరసింహ మాదిగఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు**




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగల పోరాటం కొనసాగుతోంది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు షాద్‌నగర్ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను ఎమ్మార్పీఎస్ తాలూకా నాయకులు బొబ్బిలి పాండు మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ ముఖ్య ఉద్దేశాలను తెలియజేశారు. పెంటనోళ్ల నరసింహ మాదిగ మాట్లాడుతూ..."జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రి స్థాయి వరకు తన ఎదుగుదలకు కారణం మాదిగలే" అని అనేక సభల్లో రేవంత్ రెడ్డి ఒప్పుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు మాదిగల హక్కులకు అన్యాయం జరుగుతుంటే, రేవంత్ రెడ్డి మౌనం వహించడం తగదని, ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకురావడం రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత అని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేయడం ద్వారా మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని పెంటనోళ్ల నరసింహ మాదిగ ఆరోపించారు. ఇప్పుడు గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ పరీక్షల ఫలితాలను ఎస్సీ వర్గీకరణకు ముందే విడుదల చేయడం మరోసారి మాదిగలపై అన్యాయాన్ని కొనసాగించడమేనని విమర్శించారు. మాదిగలకు మాటలు చెప్పి, మాలలకు ఉద్యోగాలను దోచిపెడుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. మాదిగలు దీక్షలు చేస్తున్నప్పటికీ, ప్రభుత్వం ఆ నిరసనలను అణగదొక్కే ప్రయత్నం చేయడం ప్రజాస్వామ్యంపై దాడి కాదా? అని ప్రశ్నించారు. "ప్రజా పాలన అంటే అక్రమ అరెస్టులు, నియంతృత్వ విధానాలను అమలు చేయడమేనా?" అని మండిపడ్డారు. వెంటనే ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించి అమలు చేయాలని, చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ ప్రకారం వర్గీకరణ జరగాల్సిందే అని స్పష్టం చేశారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు తమ పోరాటం ఆగదని పెంటనోళ్ల నరసింహ మాదిగ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చెదురువల్లి లింగం మాదిగ, జోగు శ్రీశైలం, చౌవిటోల్ల కృష్ణ, ఏళ్ళంపల్లి శ్రీను మాదిగ, పామిడి నగేష్ మాదిగ, పామిడి జగదీష్ మాదిగ, అఖిల్ మాదిగ, చెదురువల్లి నర్సింలు మాదిగ, సాయి, మధు, శ్రీకాంత్, నాగేష్, శివకుమార్, వినోద్ కుమార్, జాశ్వంత్, చింటు, జగదీష్, అఖిల్, వేణు ప్రసాద్, ప్రేమ్ కుమార్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ దళితులను అవమానిస్తోంది

- **షాద్ నగర్ తాలుక ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్**
- **షాద్ నగర్‌లో మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం**
- **టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆందోళన**



**చట్టం,షాద్ నగర్ ప్రతినిధి:** దళితులను అవమానించడమే బీఆర్ఎస్ పార్టీ పని అని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ తాలుక ఎస్సీ సెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్ ఆరోపించారు. తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై అసెంబ్లీలో అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ను వ్యతిరేకిస్తూ పట్టణ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కర్రోళ్ల సురేందర్ మాట్లాడుతూ... అసెంబ్లీ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్వర్ రెడ్డి శాసనసభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. దళితులు రాజకీయంగా ఎదగడాన్ని బీఆర్ఎస్ పార్టీ ఓర్చుకోలేకపోతోందని విమర్శించారు. దళితులు స్పీకర్ పదవిని అలంకరించడం కొందరికి ఇష్టం లేక బీఆర్ఎస్ నాయకులు దళితులపై విషం చిమ్ముతున్నారని ఆరోపించారు. దళితులను ముఖ్యమంత్రిగా చేస్తానని వాగ్దానం చేసి మోసం చేసిన కేసీఆర్, దళిత బంధు పేరుతో ప్రజలను తప్పుదోవ పట్టించారని సురేందర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ నాయకులు దళితులను అణగదొక్కే కుట్ర చేస్తున్నారని పేర్కొన్నారు. జగదీశ్వర్ రెడ్డి అసెంబ్లీ సభ్యత్వాన్ని రద్దు చేసి, బీఆర్ఎస్ పార్టీ బేషర్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు సింగపాగ అనిల్ కుమార్, ఎస్సీ సెల్ నాయకులు నాగి సాయిలు, తాలూకా నాయకుడు జాంగారి రవి, కొత్తూరు పట్టణ కాంగ్రెస్ గౌరవాధ్యక్షుడు చిలకమర్రి నర్సింలు, ఫరూక్ నగర్ మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాంగారి జంగయ్య, నాయకులు మహిపాల్, విక్రమ్, సింగపాగా రవి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఘనంగా కామదహనం వేడుకలు



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా దస్తురాబాద్ కడెం ఖానాపూర్ సోన్ నిర్మల్ పట్టణ కేంద్రంతోపాటు సారంగాపూర్ దిల్వార్పూర్ మామడ లక్ష్మణ్ చాందా లోకేశ్వరం కుంటాల కుబీర్ ముధోల్ బైంసా బాసర తానురు తదితర మండలాల్లో పలు గ్రామాల్లో ముందస్తు బోరేగాం సావర్గం బ్రహ్మంగం గ్రామాలలో బుధవారమే కామదహనం బుధవారం చేయగా గురువారం అన్ని గ్రామాలలో కామదాన వేడుకలను గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు గత కొన్ని దశాబ్దాల నుండి హిందూ సాంప్రదాయ ప్రకారం ఆనవాయితీగా వస్తున్న ఈ హోలీ పండుగలు భాగంగా కామదానం చేయడం అన్ని గ్రామాల్లో ఒక మంచి పండుగ జరుపుకోవడం సంతోషకర విషయం అని పలువురు చెబుతూ ఉంటారు అంతకుముందు గ్రామంలో పిడికెలు పాత బట్టలు చెట్టుకొమ్ములు పత్తి పంటల చెట్లు 0 చెట్లు నువ్వుల చెట్లు తదితర రకాల చెట్లను పోగుచేసి ఆనవైతిగా గ్రామ పెద్దమనిషి నేతలు నేత్రపర్వంగా భాజభాజల మధ్య కామదానం చేస్తారు. అనంతరం కొందరు కామదహనం కాలుస్తుండగా ఒకరినొకరు ఉచ్చెడు పండ్లు కుడుకలు తీసుకుంటూ అట్టహాసంగా ఉత్సాహంతో జరుపుకుంటారు. అనంతరం ఉదయం హోలీ పండుగ వివిధ రంగురంగుల రసాయనక పదార్థాలు తోపాటు మోతుక పువ్వుల రంగులను తయారుచేసి ఒకరినొకరు చల్లుకుంటూ అలింగణం చేసుకుంటూ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా హోలీ కామదహనం పండుగను జరుపుకుంటారు

# రైతుల పక్షాన నిలబడ్డ మహిళా జర్నలిస్టు అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం!

- **ప్రజాస్వామ్యంలో మీడియా స్వేచ్ఛ హరించడం శోచనీయం – మాజి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**
- **రైతుబంధుపై ప్రశ్నించినందుకు జర్నలిస్టుల అరెస్టు – ఇదెక్కడి ప్రజాస్వామ్యం?**
- **ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలి**
- **షాద్ నగర్ మాజి ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వార్తల ద్వారా ప్రజల దృష్టికి తీసుకువెళ్తున్న జర్నలిస్టులను అరెస్ట్ చేయడాన్ని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ తీవ్రంగా ఖండించారు. రైతుబంధు నిధుల విడుదల ఆలస్యమవుతున్న నేపథ్యంలో రైతులు తమ అసంతృప్తిని వ్యక్తం చేయగా, ఆ అంశాన్ని మహిళా జర్నలిస్టులు రేవతి, తన్వి యాదవులు తమ యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రసారం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే హక్కు ప్రతి పౌరుడికి, ప్రత్యేకంగా మీడియాకు ఉందని అంజయ్య యాదవ్ అన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం గమనించి పరిష్కరించాల్సింది పోయి, సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన జర్నలిస్టులను అరెస్ట్ చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. "ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాన్ని ప్రశ్నించే హక్కు ఎవరికైనా ఉంది. రైతులు తమ సమస్యలు వెల్లడిస్తే, దాన్ని ప్రసారం చేసినందుకు జర్నలిస్టులను అరెస్ట్ చేయడమంటే ప్రజాస్వామ్య హక్కులను హరిస్తున్నట్లే. ప్రభుత్వం తన వైఫల్యాలను సవరించుకోవాల్సింది పోయి మీడియాపై ఒత్తిడి తేవడం ఏ మాత్రం సమంజసం కాదు" అని అంజయ్య యాదవ్ మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అరెస్టు అయిన జర్నలిస్టులను తక్షణమే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వంలో ఉన్న లోపాలను ప్రశ్నించినందుకు జర్నలిస్టులను అరెస్ట్ చేస్తే, మీడియా స్వేచ్ఛకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చరించారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని అంజయ్య యాదవ్ స్పష్టం చేశారు.

# ఘనంగా మాజీ ఎమ్మెల్సీ కవిత పుట్టినరోజు వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి మండలంలోని జగ్గసాగర్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్ల జగన్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులను పంపిణీ చేశారు. నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థుల సమస్యల పట్ల అనునిత్యం పోరడుతూ నిజామాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సమాజ సేవలతో జనహృదయాలను గెలుచుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట ప్రభాకర్, అధ్యాపకుల బృందం, బీఆర్ఎస్ నాయకులు డాకురి వెంకటేష్, పిడుగు శ్రీనివాస్, గొల్లపల్లి రాజేందర్, డబ్బ గంగారెడ్డి, తెలు రాజేష్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వాలి...

- **కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించాలి...**
- **కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ గంప ప్రసాద్..**



**(చట్టం కామారెడ్డి ప్రతినిది):** కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ మంత్రి,ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కు మంత్రి పదవి ఇవ్వాలని,45 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కన్వీనర్,ఆర్యవైశ్య జిల్లా మహాసభ ఉపాధ్యక్షులు గంప ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గంప ప్రసాద్ మాట్లాడుతూ మైనారిటీ నేతగానే కాకుండా మెజారిటీ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం జరిగిందని, కామారెడ్డి మరింతగా అభివృద్ధి కావాలంటే మంత్రి పదవిని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం షబ్బీర్ అలికి ఇవ్వాలని అన్నారు. కామారెడ్డి నియోజకవర్గంలో ఎన్నో శాశ్వత అభివృద్ధి పనులను పూర్తిచేసిన ఘనత ఉన్నదని అన్నారు. పార్టీలు మారిన వారికి పదవులు ఇస్తున్న అధిష్టానం పార్టీనే నమ్ముకుని ఉన్న వారిపైన సరియైన నిర్ణయం తీసుకొని న్యాయం చేయాలని అన్నారు.

# ప్రధాన మంత్రి జీవన జ్యోతి యోజన చెక్ అందుకున్న యూసఫ్ బెగ్



**చట్టం, రెంజల్ :** రెంజల్ మండల కందకుర్తి గ్రామంలో ఫర్జానా బేగం సంవత్సరానికి PMJJBY ఇన్సూరెన్స్ 436 రూపాయలు చెల్లించడం జరిగింది. అదే విధంగా 2 నెలల క్రితం మరణించడం జరిగింది. ఆమె చేయించిన ఇన్సూరెన్స్ వలన నామిని అయిన ఆమె భర్త యూసఫ్ బెగ్ కు రెండు లక్షల రూపాయలు చెక్కు ను ఎస్బిఐ మేనేజర్ RLN శాస్త్రి గురువారం కందకుర్తి మిని బ్యాంక్ వద్ద అందచేశారు. ఈ క్రమంలో బ్యాంక్ మేనేజర్ మాట్లాడుతూ ఇలాంటి ఇన్సూరెన్సులు మరిన్ని చేయించుకోవాలి అని మండల ప్రజలకు కోరారు.

# వాహనాలు తనిఖీ చేసిన ఎస్సై విజయ్ కొండ




**చట్టం బిచ్కుంద :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలో సల్బత్పూర్ చెక్పోస్ట్ వద్ద ఎస్ఐ విజయ్ కొండ వాహనాలు ముమ్మరంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు లైసెన్సులను ఇన్సూరెన్స్ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు లేనిచో వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ పరమేష్. పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు పంపిణీ చేసిన రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్...



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ నూకలమర్రి గ్రామంలో 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని రోమా లక్ష్మణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు రోమాల ప్రవీణ్ విద్యార్థులకు ఫ్లాడ్స్, పెన్నులు మరియు పరీక్ష సామాగ్రి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకులాభరణం శ్రీనివాస్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి ఈ నూగల మరి గ్రామంలో రోమాల లక్ష్మణ్ ఫౌండేషన్ చేస్తున్న సేవలను మెచ్చుకున్నారు, జరగబోయే పదవ తరగతి పరీక్షలలో అత్యధిక జీపీఏ సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సదానందం మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాలకుర్తి పరశురాములు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శుక్రవారం
14.03.2025



# షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ కిడ్నీ దినోత్సవ వేడుకలు

- **ఫాస్ట్ ఫుడ్, ఆల్కహాల్, స్మోకింగ్ వల్ల కిడ్నీ వ్యాధులు అధికం.**
- **ముందుగా గుర్తిస్తే కిడ్నీ వ్యాధులు నివారించవచ్చు -డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి.**
- **రోజుకు 18 మందికి, నెలకు 400 మందికి డయాలసిస్ చికిత్స**




**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:**షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి డయాలసిస్ సెంటర్‌లో ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి (సూపరింటెండెంట్) మరియు వైద్య సిబ్బంది నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్ "మీ కిడ్నీలు బాగున్నాయా? ముందుగానే గుర్తించండి, కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడండి.డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...ఫాస్ట్ ఫుడ్, ఆల్కహాల్, స్మోకింగ్ మరియు తగినంత నీరు తాగకపోవడం వంటి అనారోగ్యకరమైన అలవాట్ల వల్ల కిడ్నీ వ్యాధులు పెరుగుతున్నాయని వివరించారు. కిడ్నీ వ్యాధులను ముందుగా గుర్తించడం మరియు సకాలంలో చికిత్స పొందడం ద్వారా వ్యాధిని నివారించవచ్చని సూచించారు.హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు ప్రపంచ కిడ్నీ దినోత్సవం ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రతి సంవత్సరం మార్చి రెండవ గురువారం రోజున నిర్వహిస్తామని తెలిపారు. మధుమేహం, అధిక రక్తపోటు మరియు అనారోగ్యకరమైన జీవనశైలి కిడ్నీ వ్యాధులకు ప్రధాన కారణాలుగా గుర్తించారు. సరైన ఆహారం, తగినంత నీరు తాగడం మరియు వ్యాయామం ద్వారా కిడ్నీ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని పలు సూచనలు చేశారు.షాద్ నగర్ డయాలసిస్ సెంటర్‌లో ప్రతిరోజు 18 మందికి, నెలకు 400 మందికి డయాలసిస్ చికిత్సలు అందించబడుతున్నాయని డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. చికిత్స పొందుతున్న రోగులు జగదీశ్వర్ రెడ్డి, అమీరుద్దీన్ మరియు జఫర్ వాలు సిబ్బంది సద్వ్యవహారాన్ని మరియు మంచి సేవలను ప్రశంసించారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు, ఏకేసి స్టాఫ్ సిక్బతుల్లా (మేనేజర్), అనీషు (హెచ్‌ఆర్ మేనేజర్), మధుసూదన్ (ఆరోగ్యశ్రీ మేనేజర్), రాజశేఖర్ (డయాలసిస్ సెంటర్ ఇన్‌చార్జి), ఎంపీహెచ్‌జీఓలు శ్రావణ్ కుమార్, శ్రీనివాసులు మరియు రోగులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి రోగులతో కలిసి కేక్ కట్ చేశారు.

## అంతా నా ఇష్టం ఎవ్వరేం చేసుకున్నా డోంట్ కేర్

- **నిరుపేద కుటుంబాలకు గృహ జ్యోతి దూరం**
- **గ్రామాల్లో లైన్మెన్లు ప్రైవేటు వ్యక్తులను ఉంచి పైసలు వసూలు**
- **ఉన్నత అధికారులు మంచివారైతే సరే అనుకుంటే పొరపాటే, కింది సాయి అధికారులు మంచివారైతే సమస్యలే రావు**




**చట్టం, రామాయంపేట :** ఇటీవల విద్యుత్ శాఖకు ఎనలేని డిమాండ్ ప్రభుత్వం కల్పించింది దాన్ని సరిగ్గా నిర్వహించి ఉద్యోగస్తులు కిందిస్థాయిలో కరువైనారు. ఇక రామాయంపేట సబ్ డివిజన్ వరకు చూస్తే ఏముంది ఘనకార్యం, కనీసం అర్థం చేసుకునే వ్యక్తులు కరువైనారు. ఫీల్డ్ లోకి వెళితే మాత్రం గృహ జ్యోతి అమలు అంతంత మాత్రమే, గ్రామ స్థాయిలో ఎవరైనా మంది మాటలు పట్టుకుని సాంక్షన్ ఉంటేనే నీ బోర్ బాయ్ నడుస్తది అని అనుకుంటే మాత్రం పోరా పడుతూ సాంక్షన్ డబ్బులు పడితే మాత్రం, అవి బూడిదలో పోషణ పన్నీరు అవుతాయి. అవి కాస్త డిడి కట్టుకొని చెప్పి ఆఫీసులో సబ్మిట్ చేసి రావాలి, తర్వాత మీ ఫోన్ కు మెసేజ్ వస్తదని చెబుతారు కానీ ఆ అదంతా ఉత్తదే, ఇప్పటికీ ఒకాయన బచ్చిరాజుపల్లిలో అన్ని ఫార్మాలిటీస్ పాటించాడు గానీ లైన్మెన్ కు ఆమ్యా ఆమ్యాలు ఇవ్వడం జరగలేదు, ఆ పని కూడా ఇప్పటివరకు జరగలేదు,. ఇకపోతే అదే గ్రామానికి చెందిన ఒక భర్త చనిపోయిన ఆడమే ఏజీయల్ కనెక్షన్ కొరకు డి ఈ ని పలుసార్లు సంప్రదించగా లాస్ట్ కు ఒకనాడు పలువురు లైన్మెన్లు వచ్చి ఆమె లైను ఇచ్చారు. ఇక ఒకతను వారి ఆఫీసుకు వెళ్ళగానే దరఖాస్తు తో పాటు డబ్బులు ఇవ్వమని డిమాండ్ తో సంతోష్ కుమార్ అనే ఏడి ఈ స్థాయి అధికారి ఏ ఈ ముందరనే అడగగా ఆయన కు బస్సు కిరాయాలి లేవని మీకు ఎలా ఇచ్చుకోవాలని గొనుసు కుంటూ వచ్చాడు ఆ తర్వాత ఎలక్ట్రిసిటీ డి ఈ అతని దగ్గరికి వెళ్లగా అతను చేస్తాను కానీ చెప్పిన వివరాల ప్రకారం నిబంధగా ఉందో లేదో పోలీసు కేసు చేసి కనుక్కుంటాను లేదంటే లేదు అంతే అంటూ పలు వివాదాస్పద మాటలు మాట్లాడారు. బాధితుడు ఏమి తోచక ఏం చేయాలి రా అంటూ పని కాలేదని నారాజు ఇంటికి వచ్చాడు దీన్నిబట్టి తెలుసుకునేది ఏందంటే కిందిస్థాయిలో ఎవరు సక్రమంగా పని చేయరు ఉన్నత స్థాయి అధికారులు పట్టించుకుంటే గాని పని కాదు అందరూ వినియోగదారులు పెద్ద స్థాయి అధికారులకు మొరపెట్టుకోరు కదా, గమనించి కిందిస్థాయి అధికారులు పెండింగ్ లేకుండానే ఎప్పటి పని అప్పుడే చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## రెంజల్ లో ఘనంగా కామధనాం వేడుకలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండల కేంద్రంలో గురువారం పార్టీలకు, కులాలకు, అతీతంగా గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, కలిసి హోలీ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఒక్కరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ అలింగణం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు . మహిళలు నృత్యాలతో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. శివుడు మన్మధుడిని తన మూడో నేత్రంతో దహించడాన్ని కామదానంగా భావిస్తారు. గ్రామంలో భాజ భ్రజాంతులతో వాడ వాడ తిరుగుతూ పిడకలు, కట్టెలను, పోగు చేసి కామదానం చేస్తారు. గత కొన్ని శతాబ్దాల నుండి హిందూ సాంప్రదాయ ప్రకారం ఆనవాయితీగా వస్తున్న ఈ హోలీ పండుగ భాగంగా కామధనం చేయడం అన్ని గ్రామాల్లో ఒక పండుగ వాతావరణం జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, ష తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల పై రైతులకు అవగాహన

- **సేంద్రియ ఎరువులతో పండించిన పంటలు అధిక దిగుబడి**
- **అన్నదాత కొండగా షణ్ముఖ ఆగ్రోటెక్**




**చట్టం గూడూరు :** మహబూబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరం గ్రామంలో షణ్ముఖ ఆగ్రోస్ సమస్త ఆధ్వర్యంలో రైతు సోదరులకు సేంద్రియ ఎదుగులపై అవగాహన సదస్సు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ షణ్ముఖ (చాలా గొప్ప సంస్థ రైతు సోదరులకు గత 14 సంవత్సరాలుగా నాణ్యమైన ఉత్పత్తులు అందిస్తూ అధిక దిగుబడులు సాధించే కృషి చేస్తున్నారని తెలిపారు. పంట సాగులో రసాయనిక ఎరువులు అధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం అవుతున్నాయని పేర్కొన్నారు మరియు రసాయన ఎరువులు వాడడం వల్ల క్రమం క్రమంగా భూమిలో భూసారం తగ్గిపోతున్నది పంట దిగుబడి కూడా తగ్గిపోతున్నది సేంద్రీయ ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులు తగ్గించుకోవచ్చు అన్నారు. మొక్కలకు కావాల్సిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయి అని రైతులకు తెలిపారు మొక్క ఉత్పత్తులైన వామ్ గోల్డ్ కింగ్ గేమ్కింగ్ జైమ్, వసుధ గ్రాను లెస్, ఈ కార్యక్రమంలో అశోక్ రెడ్డి ఏ ఎస్ ఎం , బి ఐ కె కె యు ఎస్ ఓ డి ఎం డీ గొట్టం నవీన్ తదితరులు పాల్గొన్నారు

## పిల్లలకు డ్రాయింగ్ కళ సృజనాత్మకతనూ పెంపొందించాలి

- **షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గ ప్రసాద్**




**చట్టం మహబూబాబాద్ ప్రతినిధి :** ప్రథం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లో కమ్యూనిటీ హాల్ నందు క్రియేటివిటీ క్లబ్ లో భాగంగా గ్రామాలలో ఉన్న అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పిల్లలని ఎంపిక చేసి వారి యొక్క నైపుణ్యాన్ని, సృజనాత్మకతను వెలికి తీసే ప్రదర్శనలో భాగంగా ఉత్తమ ప్రదర్శననూ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులను వారి యొక్క నైపుణ్యాన్ని బయటికి చూపే కార్యక్రమంలో భాగంగా, రంగుల కళ గురించి పెయింటింగ్ కలలో పిల్లలకు డ్రాయింగ్స్ పెయింటింగ్ అలాగే 2డి, 3డి క్రియేటివిటీని నేర్పించడం జరిగింది. పిల్లలో గల సృజనాత్మకతను పెంపొందించడానికి పలు రకాల ఆక్టివిటీస్లను, కార్యక్రమాలు ప్రథం సంస్థ వాళ్లు అవగాహన కల్పించడానికి శిక్షణ ప్రతి సంవత్సరం, కొన్ని పాఠశాలలు ఎంపిక చేసి వారికి ప్రథమ్ సంస్థ వాళ్ళు ఈ చక్కటి అవకాశాన్ని కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ప్రథమ్ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ స్రవంతి, సరిత, క్రియేటివిటీ క్లబ్ కోఆర్డినేటర్ మల్లయ్య, షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గప్రసాద్ లు పిల్లల నైపుణ్యాన్ని చూసి, వారికి ప్రోత్సాహంగా ఉండే విధంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వడం జరిగింది. షాద్నగర్ క్లస్టర్ హెడ్ శివ దుర్గ ప్రసాద్ పిల్లలకు ఇలాంటి కార్యక్రమాలు చాలా అవసరం అని వివరించారు.


## సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు బీసీ హక్కుల సాధన సమితి ఆత్మీయ సన్మానం



**చట్టం నల్లగొండ :** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ గా ఎన్నికైన నెల్లికంటి సత్యానికి బీసీ హక్కుల సాధన సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా బాధ్యుల ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సత్కార కార్యక్రమానికి హాజరైన బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు మాట్లాడుతూ తెలంగాణలో ఉద్యమాల కేంద్రమైన నల్లగొండ జిల్లా పార్టీ కార్యదర్శి కి ఎమ్మెల్సీ గా అవకాశాన్ని పార్టీ కల్పించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ..... ఉమ్మడి నల్లగొండ జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్ర కమ్యూనిస్టు ఉద్యమానికి ఊతం లభించినట్టు అయిందని పార్టీకి మళ్లీ పూర్వ వైభవం వచ్చే సూచనలు కల్పిస్తున్నాయని, ఇప్పటికే కమ్యూనిస్టు పార్టీకి శాసనమండలితో పాటు శాసనసభలో ప్రజా సమస్యలపై గళం వినిపించే అవకాశం ఇచ్చిన ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. త్వరలో రానున్న స్థానిక సంస్థలో ఎన్నికల్లో కూడా ఎక్కువ స్థానాల్లో విజయం సాధించే దిశగా నాయకత్వం చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేసే వారిని ప్రజలు ఎన్నుకోవాలని గ్రామీణ ప్రాంతాలు సత్వరం అభివృద్ధి చెందాలంటే కమ్యూనిస్టులనే గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బీసీ హక్కుల సాదన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కళ్లెం కృష్ణ రాష్ట్ర సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్ తదితరులు ఉన్నారు.

## షబ్బీర్ అలీ కి కాంగ్రెస్ పార్టీ లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలి

- **అప్పుడు, ఇప్పుడూ ఎప్పుడూ కాంగ్రెస్లోనే కొనసాగుతున్న షబ్బీర్ అలీ**
- **జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల ప్రభాకర్**



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** షబ్బీర్ అలీ కి కాంగ్రెస్ పార్టీ లో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రావుల ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే షబ్బీర్ అలీ,, షబ్బీర్ అలీ అంటేనే కాంగ్రెస్ పార్టీ అనేలా కాంగ్రెస్ పార్టీ గురించి కామారెడ్డి నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలో సైతం ఎల్లవేళలా గత 45 సంవత్సరాలనుండి కష్ట పడుతన్న వ్యక్తి షబ్బీర్ బాయ్ అన్నారు. ఆయనకు భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్న సమయంలో ఒడుదొడుకులు వచ్చిన భయపడకుండా పార్టీ కొరకు, ప్రజల కొరకు హహర్నిశలు కష్ట పడ్డ వ్యక్తి మా షబ్బీర్ అలీ అని, ఒకానొక టైం లో బి ఆర్ ఎస్ పార్టీ కెసిఆర్ ఫోన్ చేసి brs పార్టీ లోకి వచ్చేయ్ షబ్బీర్ సాబ్ అని కెసిఆర్ గారు పిలిచి డిప్యూటీ సీఎం ఇస్తా అని ఆఫర్ చేసిన కాంగ్రెస్ పార్టీ కి ద్రోహం చేసేది లేదన్నారు. ఇప్పటి ఐన నేను కాంగ్రెస్ పార్టీని వదిలేదు లేదని కరకంటిగా చెప్పిన నాయకులు మా షబ్బీర్ అలీ, నేను ఉన్న న్ని రోజులు పార్టీకి విధేయుడ నై ఉంట్టాను గాని పార్టీ మారనని కరకంటిగా కెసిఆర్ గారికి చెప్పిన నాయకుడు షబ్బీర్ అలీ అన్నారు. అయ్యా రాహుల్ గాంధీ, అయ్యా రేవంత్ రెడ్డి, మేడం మీనాక్షి నటరాజన్, పార్టీ గురించి కష్ట పడ్డ వాళ్లకు గుర్తించండి మా షబ్బీర్ అలీ ఒక ముస్లిం అయ్యిన మా హిందు సోదరులకు నియోజక ప్రజలకు ఎల్లా వేళల మాకు కరోనా టైం లో తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకోసం ఎన్నో దాన ధర్మాలు చేస్తూ ప్రజల మన్ననలు మేపొందిన నాయకుడు షబ్బీర్ అలీ అయ్యా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు మా కామారెడ్డి లో సునయసంగా గెలుపొందే సిటు మీ కొరకు త్యాగం చేసిండు,, ఇలాంటి నాయకున్ని దూరం చేసుకోకండి మా నియోజకవర్గం కుంటూ పడతది కామారెడ్డి నియోజక ప్రజల తరపున ముఖ్య మంత్రి కి,, రాహుల్ గాంధీ,, మీనాక్షి నటరాజన్,, లకు పాదాభి వందనం చేస్తున్నాం మా షబ్బీర్ అలీ ని గుర్తించండి మంత్రి వర్గం లోకి సందర్భంగా కోరుతున్నామన్నారు.

## బూర్గుల రామకృష్ణ రావు 126వ జయంతి వేడుకలు

- **లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్‌కు బూర్గుల పేరు పెట్టాలని**
- **ప్రజా సంఘాలు డిమాండ్**
- **నాయకత్వం, సామాజిక న్యాయం కోసం బూర్గుల పోరాటం ఆదర్శం**



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** హైదరాబాద్ రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రిగా భారత స్వాతంత్ర్య అనంతరం గౌరవనీయమైన పదవిని అలంకరించిన బూర్గుల రామకృష్ణ రావు 126వ జయంతి వేడుకలను ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కార్మిక నేత పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ...హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మన ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం గర్వకారణం. బూర్గుల తీసుకువచ్చిన భూ సీలింగ్ చట్టం రైతుల జీవితాల్లో పెను మార్పు తెచ్చింది. స్వాతంత్ర్యానంతరం సామాన్య రైతుల హక్కులను కాపాడటంలో ఆయన పోషించిన పాత్ర అసాధారణం అని కొనియాడారు.బూర్గుల రామకృష్ణ రావు రాజకీయ నాయకుడిగానే కాకుండా, నిస్వార్థమైన సంఘ సేవకుడిగా కూడా నిలిచారు. భూ సీలింగ్ చట్టం ద్వారా భూమి లేని పేద రైతులకు న్యాయం జరగేలా చర్యలు తీసుకున్నారు. రైతుల సంక్షేమాన్ని కాంక్షించి, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ఆయన తీసుకున్న నిర్ణయాలు రైతుల నమ్మకాన్ని చూరగొన్నాయి. వ్యవసాయ రంగానికి సంబంధించి తీసుకున్న నిర్ణయాల వల్ల అర్హులైన రైతులకు భూమి లభించిందని, దాని ప్రభావం ఇప్పటికీ కనిపిస్తుందని పినపాక ప్రభాకర్ వివరించారు.సామాజిక సమానత్వం, న్యాయం కోసం బూర్గుల చేసిన కృషిని గుర్తు చేస్తూ, ఈ నియోజకవర్గంలో నిర్మించబోయే లక్ష్మిదేవిపల్లి రిజర్వాయర్‌కు బూర్గుల రామకృష్ణ రావు పేరు పెట్టాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి."బూర్గుల ఆశయ సాధనలో అందరూ భాగస్వామ్యం కావాలి" అంటూ పినపాక ప్రభాకర్ పిలుపునిచ్చారు.బూర్గుల రామకృష్ణ రావు ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా పాలకులు కృషి చేయాలని, ఆయన ఆశయాలను సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని కార్మిక నేతలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నేత శ్రీను నాయక్, మాజీ జడ్పిటిసి పంది వెంకట్రామిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మాచారం మౌనిక హరికృష్ణ గౌడ్, ఉద్యమకారులు శ్రీనాథ్, దిలీప్ కుమార్, జాంగారి నర్సింలు, శ్రీనివాస రెడ్డి, కాసిరెడ్డి గూడ మాజి సర్పంచ్ శంకర్, తిరుపతయ్య, ఆంజనేయులు, శేఖర్, రాజశేఖర్ రెడ్డి, యాదయ్య మరియు బూర్గుల యువకులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటిన సర్పంచ్ దంపతులు

- **రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ఏర్పాటు**
- **చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు ల పెళ్లిరోజు సందర్భంగా బహుకారణ**
- **పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు**



**చట్టం, మెదక్ ప్రతినిధి :** దాతృత్వం చాటి ప్రజల దాహార్తి కోసం చెగుంట మండల రెవెన్యూ ఆఫీస్ లో వాటర్ డిస్పెన్సరి ని చందాయిపేట తాజా మాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజు లు గురువారం బహుకరించారు. ఆ ఆది దంపతులకు ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులు ధన్యవాదములతో పాటు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాన ధర్మాలు దాతృత్వాన్ని పెంపొందించి, సమాజానికి మేలు చేస్తాయాన్నారు. ప్రతి నిత్యం ప్రజలు రెవెన్యూ కార్యాలయానికి వస్తున్న వారికే గాకుండా తాగునీరు అవసరం ఉన్న వారికి ఉపయోగపడే విధంగా సహాయం చేసిన స్వర్ణలత భాగ్య రాజ్ ల పెళ్లిరోజు తీపి గుర్తుగా ఏర్పాటు చేశారు. దాతృత్వ ద్వారా సమాజానికి సహాయపడటం ద్వారా దాన ధర్మాలు చేయవచ్చు అనే దానికి చక్కటి తార్కాణం అని అన్నారు. అందరూ చేస్తారు కానీ స్వర్ణలత భాగ్య రాజ్ లు కలకాలం గుర్తుండేలా చలి కాలం లో వేడి నీరు, ఎండా కాలంలో చల్ల నీరు వచ్చే డిస్పెన్సెర్ యంత్రాన్ని బహుకరించిన అందరి మనసులు హృదయాలు దోచుకున్నారు.

*దాన ధర్మాలు చేయడం ద్వారా పుణ్యాలు లభిస్తాయనే సత్ సంకల్పంతో ఈ మంచి సేవలు అందించే గొప్ప మనసున్న మంచి మనసులు అని వారి సేవలను కొనియాడారు. దానం చేసే వ్యక్తి దానం స్వీకరించే వ్యక్తి అని ఆలోచించకుండా సమాజానికి మేలు చేస్తుంది అనే విశ్వాసం తో నమ్మకంతో చేసిన గొప్ప పని అన్నారు. దానం చేయడం ద్వారా సకల శుభాలు చేకూరతాయి, మనశ్శాంతి లభిస్తుందనే సదుద్దేశ్యంతో సేవా చేసి తరించాదని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలో చెగుంట తహసీల్దార్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్ శ్రీకాంత్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జై భారత్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ దివ్యశ్రీ, సర్వేర్ రవీందర్, శ్రావణ్, రాజేష్, ప్రవీణ్, గాంధీరాజ్, రెవెన్యూ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలందరూ హోలీ వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి : ఎస్ హెచ్ ఓ,బి అశోక్



**చటం భూపాలపల్లి ప్రతినిధి :** ప్రజలందరూ ఆనందోత్సవాల మధ్య ప్రశాంతంగా హోలీ వేడుకలు జరుపుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మొగుళ్ళపల్లి మండల ఎస్హెచ్ఓ బి అశోక్. విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ సాంప్రదాయబద్ధమైన, సహజ సిద్ధమైన రంగులతో హోలీ సంబరాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని విషపూరిత కెమికల్స్ తో తయారైన రంగులను వాడి ఆరోగ్యాలను నాశనం చేసుకోవద్దని, రంగుల హోలీని ప్రమాదాల కేళి గా జరుపుకోకూడదని, హోలీ సందర్భంగా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించకూడదని, మద్యం సేవించి అతివేగంగా వాహనాలు నడిపితే ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని, మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని, హోలీ సందర్భంగా మద్యం సేవించి చెరువులు కుంటలు వాగుల వద్దకు స్నానాలకు వెళ్లకూడదని, చెరువులలో, కుంటలలో స్నానాలు చేసేటప్పుడు ప్రమాదాలు జరగవచ్చని ఈ సందర్భంగా ఎస్సై అశోక్ కుమార్ హెచ్చరించారు. ప్రజలందరూ హోలీ వేడుకలు ఆనందంగా జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## సమాజ రక్షణకు ప్రతి ఒక్కరు సైనికుడై పనిచేయాలి

- **సమతా సైనిక్ దళ్ రాష్ట నాయకులు దుర్గం ప్రమీల నగేష్**



**చట్టం రామగుండం :** సమాజ రక్షణ కొరకు ప్రతి ఒక్కరూ సమతా సైనికులై పనిచేయాలని సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు, సమత ఫౌండేషన్ నిర్వాహకులు మార్షల్ దుర్గం ప్రమీల నగేష్ లు అన్నారు. ఈ మేరకు గురువారం సమతా సైనిక్ దళ్ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలోని వారి నివాసంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ రక్షణ కోసం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 13 మార్చ్ 1927 సమతా సైనిక దళ్ సంస్థను ఏర్పాటు చేశారన్నారు. అది అణగారిన ప్రజల రక్షణ కొరకు ప్రత్యేక శిక్షణ తీసుకొని, ఆపద సమయంలో ఆదుకోవడానికి సిద్ధంగా ఉండే వారే సమతా సైనిక్ దళ్ సభ్యులని తెలిపారు, సమతా సైనికులు సమాజంలోని ప్రజల స్థితిగతులను అధ్యయనం చేసి అందరిలో చైతన్యం కల్పించాలని తెలిపారు. దేశంలో మహిళలపై జరుగుతున్న దాడుల, అత్యాచారాల నుండి విముక్తి కల్గించడానికి పనిచేయడానికి బహుజన యువకులు తమకు తాము ఒక సైన్యాన్ని సిద్ధ చేసుకోవాలని పిలుపునిచ్చారు , అప్పుడే దుండగుల దాడుల నుండి సమాజాన్ని రక్షించగలుగుతామని తెలిపారు. యువత ముందుకు వచ్చి అందరికి భారత రాజ్యాంగం హక్కులు రిజర్వేషన్లపై విద్యపై చైతన్యం కల్గించాలని కోరారు. అప్పుడే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాన్ని నెరవేర్చిన వాళ్లమవుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ ఎన్టీపీసీ కమిటీ అధ్యక్షులు ముడిమడుగుల సురేష్, ప్రధార కార్యదర్శి చీమల ఆనంద్, సభ్యులు జిమ్మిడి అశోక్, జిమ్మిడి శాంతి కుమార్, మేరు కుల సంఘం జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు నిర్వహించిన టిఆర్ఎస్ నాయకులు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్;** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంగణంలో కేక్ కట్ చేసి సీట్లు పంచుకొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన సందర్భంగా నస్రుల్లాబాద్ మండల కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పండ్లు సీట్లు పెన్నులు పంపిణీ చేశారు, ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలోని పదవ తరగతి విద్యార్థులు, ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 5000, రూపాయలు, రెండో బహుమతి 3000 రూపాయలు,మూడో బహుమతి 2000 రూపాయలు, ఎమ్మెల్సీ కవిత జన్మదిన శుభ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తాం అని తెలిపారు, ,ఈ కార్యక్రమంలో బాన్సువాడ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, మోచ గణేష్ , సీనియర్ నర్సింలు గౌడ్ , టేకుర్ల సాయిలు, వెంకట్ సార్ , మంగలి సాయిలు, మోసిన్, రమేష్ షఫీ, నాగభూషణ్, డి సాయిలు కుమార్, దొంతి భాస్కర్ సుంచు శేఖర్, నరసింహులు సాయిలు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నాడు.

## కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



**చట్టం మద్నూర్ :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆస్పత్రిని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఓపి ఉన్న దగ్గర అపరిశుభ్రంగా ఉన్న వాటిని పరిశీలించి స్టాఫ్ నర్సు పై సీరియస్ అయిన సబ్ కలెక్టర్, సమయపాలన పాటించని డాక్టర్ల పై చర్యలు తీసుకోవాల్సి వస్తుంది అని, ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. హాస్పిటల్ మొత్తం కలియతిరిగి రోగులకు అందుతున్న వైద్యం గురించి ఆరా తీసారు. వారి బాగోగులు అడిగి తెలుసుకున్నారు.బాలింతలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సబ్ కలెక్టర్ వెంట మండల తహసీల్దార్ ఎం డి ముజీబ్, ఉన్నారు సబ్ కలెక్టర్ తనిఖీలు ఆసుపత్రి సూపర్డెంట్ ఆనంద్ జాదవ్ నర్సులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

# కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో చావా ఉచిత చిత్ర ప్రదర్శన...!




**చట్టం రామగుండం :** రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని ఊర్వశీ థియేటర్ లో ఉచితంగా "చావా" చిత్ర ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు ముందుగా గోదావరిఖని చౌరస్తా నుండి ఊర్వశీ థియేటర్ వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. ర్యాలీ అనంతరం థియేటర్‌లో "చావా" చిత్రాన్ని బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, ఈ సినిమా ద్వారా యువతకు ఆత్మవిశ్వాసం, ధైర్యం కలిగేలా స్ఫూర్తిని అందించడమే లక్ష్యమని తెలిపారు. చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం మనకు అనేక విధాలుగా స్ఫూర్తినిచ్చే గొప్ప ఉదాహరణ అన్నారు. ఆయన ధైర్యం, చాకచక్యం, రాజనీతులు, మరియు ప్రజాభిమానాన్ని పొందిన తీరు అనేవి ప్రస్తుత పరిస్థితుల్లో కూడా మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి అన్నారు. శివాజీ స్ఫూర్తిగా ముందుకు సాగాలంటే ఈ చిత్రం ద్వారా వారి జీవిత చరిత్రని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.

ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి ఉచిత ప్రదర్శనను విజయవంతం చేసిన థియేటర్ యాజమాన్యానికి, సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ ,తోట కుమారస్వామి, మండల అధ్యక్షులు కోదూరి రమేష్ , తడగొండ నర్సయ్య, సిలువేరు అంజి, భాస్కర్, అందే రాజ్ కుమార్ చారి, బండారి శ్యామ్ కుమార్, పంగ రవి, మామిడి వీరేశం,జక్కుల ప్రవీణ్,జక్కన బాలు, పద్మ, అపర్ణ, పంగరవి, జనగామ శివరాం, మెరుగు శ్రీనివాస్, తిరుపతి, బుంగ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించాలి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా
- ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు




**చట్టం: శంకరపట్నం :** రైతులందరికీ రుణమాఫీ చేయాలని, వ్యవసాయ కూలీలకు సమగ్ర చట్టం చేసి ఉపాధి హామీ కూలీలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వకపోవడంతో కార్యక్రమం వాయిదా పడిందన్నారు.అయినా పోలీసు యంత్రాంగం గురువారం నాయకుల ఇళ్లలోకి వెళ్లి ముందస్తుగా అక్రమ అరెస్టు చేయడాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ప్రజా సంఘాల పోరాటాల పై ఉక్కు పాదం మోపడం తగదన్నారు. గత పాలకులు నియంతల వ్యవహరించి ఉద్యమాలను అణిచివేసి అధికారాన్ని కోల్పోయారని గుర్తు చేశారు.కార్మికుల పొట్ట కొట్టి పారిశ్రామికవేత్తల కడుపు నింపే విధంగా కేంద్ర ప్రభుత్వం నూతనంగా 4 లేబర్ కోడ్ లు తెస్తుందని రైతు ఉద్యమాల స్ఫూర్తితో నాలుగు లేబర్ కోడ్ రద్దు అయ్యేంతవరకు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. దేశంలో రాష్ట్రంలో, దేశంలో ఉద్యమాలు చేసే హక్కులను కాలరాయడం సిగ్గుచేటని, ఉద్యమాలను అణచివేస్తూ అక్రమ అరెస్టులు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఎండ తీవ్రత అధికంగా ఉందని ఉపాధి హామీ కూలీలకు పనిచేసే చోట నీడ, త్రాగునీరు సౌకర్యం కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పట్టణాల్లో విలీనం చేసిన గ్రామాల్లో సైతం ఉపాధి పనులు కల్పించాలని అన్నారు. ప్రజా సమస్యలపై కార్మిక కర్షకులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంత వరకు నిరసన దీక్షలు

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్




**చట్టం: శంకరపట్నం :**ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు గురువారం శంకరపట్నం మండల తాసిల్దార్ కార్యాలయం ముందు 2వ రోజు కొనసాగుతున్న నిరసన దీక్షలు ఎస్సీ వర్గీకరణ చట్టం వచ్చేంతవరకు గ్రూప్ 1 గ్రూపు 2 గ్రూప్ 3 లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్షలు చేపట్టడం జరుగుతుందని, ఎమ్మార్పీఎస్ శంకరపట్నం మండల అధ్యక్షుడు కనుకుంట్ల శ్రీనివాస్ మాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఆడెపు భూమయ్య మాదిగ సీనియర్ నాయకులు కనకం శంకర్, దాసరపు భద్రయ్య, బొజ్జ రవి, రామగిరి భూమయ్య, సముద్రాల సంపత్, మరియు ఆడ బిక్షపతి, నాత్రి సమ్మయ్య, బొజ్జ బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.


# ఉపాధ్యాయులకు దిశా నిర్దేశం



**చట్టం భీంగల్ :** నిజామాబాద్ జిల్లా భీంగల్ పట్టణ పరిధిలోగల పల్లికొండ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల లో నిన్న విద్యార్థిని ఉపాధ్యాయుడు విచక్షణారహితంగా కొట్టడంతో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషయం, ఎన్ ఎస్ యు ఐ, ఉపాధ్యక్షుడు, సయ్యద్ రెహమాన్, ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ అనురాధ వివరణ కోరి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ తల్లిదండ్రుల లాగా ఆప్యాయంగా పిల్లలను అక్కున చేర్చుకొని విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పాల్సిందిగా ఉపాధ్యాయులకు, దిశా నిర్దేశాన్ని సూచించాలని రెహమాన్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ, సభ్యులు పాల్గొన్నారు.

# మూడవ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ నిరసన దీక్షలు

- రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి
- యెలగందుల బిక్షపతి మాదిగ జిల్లా కన్వీనర్



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టం వచ్చేంత వరకు ఎలాంటి పరీక్ష ఫలితాలను విడుదల చేయద్దని ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాజన్న సిరిసిల్లా జిల్లా కోనరావు పేట మండలంలో ఎమ్మార్పిఎస్ మండల కమిటీ కొమ్ము రాజశేఖర్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేయడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ యెలగందుల బిక్షపతి మాదిగ హాజరై మాట్లాడుతూ గత సంవత్సరం ఆగస్టు 01న సుప్రీంకోర్టు వర్గీకరణ రాష్టాలు చేసుకునే అవకాశం ఉందని చెంపిన వెంటనే నిండు అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన రేవంత్ రెడ్డి వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్నాడు... డా. జస్టిస్ షమిమ్ అక్తర్ కమిషన్ లో లోపాలను సవరణ చేసి ఈ తెలంగాణ రాష్టంలో మాదిగలు ముప్పై రెండు లక్షలకుపై ఉన్న మాదిగలకు రావాల్సింది 11./. శాంతం కానీ 9./.నిర్ణయంచి మాదిగలను తక్కువ జనాభా చూపెడుతూ మాకు రావాల్సిన వాటాను మాల కులాన్నికి దొచిపెడుతుంది రేవంత్ రెడ్డి ప్రభుత్వం.... ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేయక ముందే గ్రూపు 1, గ్రూపు 2,గ్రూపు 3లతో పాటు ఇతర అన్ని ఉద్యోగ పరీక్ష ఫలితాలను విడుదల చేస్తున్న ప్రభుత్వం వాటిని వెంటనే వాయిదా వేయాలి లేని పక్షంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమ్ము రాజశేఖర్ మాదిగ, చెప్యాల రాజు మాదిగ, చెప్పాలా రాజు మాదిగ పెద్ద, కొమ్ము రాజు మాదిగ, బుర్లె ప్రశాంత్ మాదిగ, బట్టు రవీందర్ మాదిగ, చిట్యాల దేవరాజు మాదిగ, పరి ప్రణయ్ కుమార్ మాదిగ, బొడ్డు సంపత్ మాదిగ, కొమ్ము తిరుపతిమాదిగ గ్రామ శాఖ అధ్యక్షుడు వట్టిమల్ల, లింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, అక్కినపల్లి రవి మాదిగ, లింగంపల్లి రాజయ్య మాదిగ, అక్కెనపల్లి సురేష్ మాదిగ, గ్రామ కుల పెద్ద మనుషులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినికి ల్యాప్‌టాప్ సహాయం చేసిన జిల్లా కలెక్టర్ కోయ హర్ష



**చట్టం రామగుండం :** ఉన్నత చదువుకు తోడ్పడేందుకు ల్యాప్‌టాప్ అందించడంలో మీ సహాయాన్ని మరువలేము అని విద్యార్థిని శ్రీజ మరియు తబితా ఆశ్రమ నిర్వహకులు వీరేంద్ర నాయక్ అన్నారు శ్రీజ అనే విద్యార్థిని జీవితం అనేక ముఖ్యమైన సవాళ్లను ఎదురుకుందని వాటిని అధిగమించి మంచి భవిష్యత్తును సృష్టించుకోవాలని నిశ్చయించుకున్నానని,నేను 8వ తరగతి చదువుతున్నప్పుడు నాన్న వేధింపుల కారణంగా మా అమ్మ తన ప్రాణాలను తీసుకెళ్ళిందని, ఈ అట్టి సంఘటన నా సోదరిని మరియు నన్ను బలహీన స్థితిలోకి నెట్టిందన్నారు అదృష్టవశాత్తూ, మా తాతలు పేదరికంతో పోరాడుతున్నప్పటికీ ప్రేమ మరియు మద్దతునిస్తూ మమ్మల్ని వారి సంరక్షణలో తీసుకున్నారని తెలిపారు వారి ఆర్థిక ఇబ్బందుల కారణంగా, నేను 8వ తరగతి నుండి నివసించిన తబితా ఆశ్రమంలోనే ఉంటూ చదువుకుంటూ స్టేషనరీ, ఫీజులు మరియు ఇతర నిత్యావసర వస్తువులతో సహా నా అన్ని అవసరాలకు ఆశ్రమమే వెన్నెముకగా మారిందన్నారు. ఆలా ఎన్ని కష్టాలు ఎదురైనా 10వ తరగతిలో 10 జీపీఏ, ఇంటర్మీడియట్ పరీక్షల్లో 983/1000 మార్కులు సాధించి చదువులో రాణించాను. ఈ విజయాలు నాకు జ్యోతిష్మతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, తిమ్మాపూర్, కరీంనగర్‌లో అడ్మిషన్ పొందాను , అక్కడ నేను ప్రస్తుతం బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ (B.Tech) 2వ సంవత్సరం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (CSEAIML)లో చదువుతున్నాను. అయినప్పటికీ, నా విద్యా ప్రయాణం సవాళ్లు లేకుండా లేదు. కాలేజీలో చేరిన తర్వాత, మా నాన్న హఠాన్మరణంతో సహా నా కుటుంబ పరిస్థితుల కారణంగా నేను ఇబ్బందులు ఎదుర్కొన్నాను. ఫలితంగా, నేను నా 11 మరియు 12 సెమిస్టర్‌లలో కాలేజీకి హాజరు కావడంలో సక్రమంగా లేను, ఇది నా పనితీరును ప్రభావితం చేసింది మరియు తక్కువ GPAకి దారితీసిందని, మెరుగుపడాలని నిశ్చయించుకుని, నేను 21 సెమిస్టర్ నుండి నా చదువులపై మళ్లీ దృష్టి సారించాను. నేను నా కోర్సులో పురోగమిస్తున్నప్పుడు, C, Python మరియు Java వంటి కోడింగ్ భాషలను నేర్చుకోవడంతోపాటు మినీ ప్రాజెక్ట్‌లు, రియల్‌టైమ్ రీసెర్చ్ ప్రాజెక్ట్‌లు మరియు ఇతర విద్యాపరమైన అవసరాలపై పని చేయడానికి ల్యాప్‌టాప్ కలిగి ఉండటం యొక్క ప్రాముఖ్యతను నేను గ్రహించాననని,కాబట్టి, ల్యాప్‌టాప్ కావాలి అని కోరిన వెంటనే జిల్లా కలెక్టర్ శ్రీ కోయ హర్ష నూతన ల్యాప్ టాప్ ఇవ్వడంలో వారి సహాయాన్ని నేను జీవితంలో మర్చిపోలేను అని పేర్కొన్నారు. నా చదువుపై దృష్టి కేంద్రీకరించడానికి, నా కోడింగ్ నైపుణ్యాలను పెంపొందించడానికి మరియు మంచి ఉద్యోగాన్ని పొందే అవకాశాలను పెంచడంలో జిల్లా కలెక్టర్ సహాయం మరువలేనిది అన్నారు. నాకు అమ్మ అయిన నాన్న అయినా నాకు తబితా ఆశ్రమమే అని శ్రీజ కంట తడి పెట్టుకున్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష శ్రీజ కు ల్యాప్ టాప్ అందించినందుకు రామగుండం నియోజవర్గ స్వచ్ఛందా సంస్థల ఐక్య వేదిక తరుపున వారికి అభినందనలు తెలిపారు.

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీగా దాసోజు శ్రవణ్ ఏకగ్రీవం



**చట్టం హైదరాబాద్ :** తెలంగాణలో ఎమ్మెల్యే కోటాలో ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు జరిగిన ఎన్నిక ఏకగ్రీవమైంది. ఐదు స్థానాలకు ఐదు నామినేషన్లు మాత్రమే దాఖలు కావడంతో ఏకగ్రీవమైనట్టు ఎన్నికల అధికారి ప్రకటించారు. బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్, కాంగ్రెస్ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్, సీపీఐ నుంచి నెల్లి కంటి సత్యం ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు గురువారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. దీంతో ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. అయితే ఆరుగురు స్వతంత్ర అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో వాటిని ఎన్నికల అధికారి తిరస్కరించారు.

**దాసోజు శ్రవణ్ ఉన్నత విద్యావంతుడు..**
**ఉద్యమ నాయకుడు**

బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ సారథ్యంలో జరిగిన తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో దాసోజు శ్రవణ్ క్రియాశీలకంగా పనిచేశారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి కేసీఆర్ వెంట ప్రధాన అనుచరుడిగా పనిచేశారు. అనేక వేదికల మీద తెలంగాణ భావజాలవ్యాప్తికి కృషి చేశారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో బడుగుల గొంతుకను వినిపించారు. బీసీ కులగణన చేయాలని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై ఒత్తిడి తేవటంలో భాగంగా ఇటు పార్టీ పక్షాన, అటు న్యాయవాదిగా తన వాదనను బలంగా వినిపించారు. కులగణన చేయాలని కోర్టులో కేసు వేసిన తొలి నాయకుడిగా బడుగుల మనసులు గెలిచారు.


**బీజేపీ గవర్నర్ తొక్కిపెట్టినా.. బీసీ బిడ్డకే పట్టం**

ఉద్యమకారుడు, బీసీ వర్గానికి చెందిన నాయకుడు దాసోజు శ్రవణ్, సత్యనారాయణను కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా గతంలో ఎంపిక చేసింది. నాటి గవర్నర్ తమిళి సై వారి అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. అణగారిన, బీసీ వర్గాలకు న్యాయం చేయాలనే సంకల్పంతో నాటి కేసీఆర్ ప్రభుత్వం రెండోసారి మంత్రివర్గ సమావేశంలో తీర్మానం చేసి గవర్నర్‌కు పంపినా నాటి గవర్నర్ తొక్కిపెట్టారు. రాష్ట్ర గవర్నర్‌గా ఉంటూ బీజేపీ ఎంజెడాను అమలు చేసి నాటి కేసీఆర్ ప్రభుత్వంపై కక్షపూరిత చర్యలకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినా దాసోజు శ్రవణ్ వంటి బీసీ బిడ్డకు అవకాశం కల్పించాలనే సంకల్పం నుంచి దూరం కాలేదని తాజా నిర్ణయం చాటిచెప్పటం విశేషం.

**దాసోజు శ్రవణ్ కుమార్ బయోడేటా**
పుట్టిన తేదీ: 1966 జూన్ 7
కులం: విశ్వకర్మ (బీసీ)
ఉస్మానియా విశ్వవిద్యాలయంలో 1987లో విద్యార్థి నాయకుడిగా, ఆర్ట్స్ కళాశాల ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. టెక్‌మహీంద్రా, హిటాచీ తదితర కంపెనీల్లోనూ జనరల్ మేనేజర్, హెచ్ఆర్ డైరెక్టర్ సహా పలు ఉన్నత హోదాల్లో పనిచేశారు. సామాజిక కార్యకర్తగా, న్యాయవాదిగా, రాజకీయ నాయకుడిగా ప్రస్థానం కొనసాగిస్తున్నారు.

# కష్టాన్ని ఇష్టంగా మలుచుకుంటే విజయం మీదే

- ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించండి
- ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం



**చట్టం కోరుట్ల :** విద్యార్థినీ విద్యార్థులు ఏకాగ్రతతో ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకటరాజం విద్యార్థులకు సూచించారు.కోరుట్ల మండల జోగన్ పల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు జోగన్ పల్లి గ్రామ అభివృద్ధి కమిటీ, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ నేతృత్వంలో గురువారం ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు పెన్సిళ్లు అందజేశారు. అనంతరం సైదు గంగాధర్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించాలని ప్రశాంతంగా చదివి పరీక్షలు రాయాలని మండల స్థాయిలో మంచి ఉత్తీర్ణత శాతం సాధించి అన్ని రంగాల్లో రాణించాలని విద్యార్థులలో ప్రేరణ కలగజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యడు అంబటి వెంకటరాజం మాట్లాడుతూ జీవితంలో గొప్పగా ఎదిగిన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం జోగన్ పల్లి పదవ తరగతి విద్యార్థులకు 100% ర్యాంకు తీసుకురావడానికి ప్రయత్నిస్తామని అంబటి వెంకట్రాజం పేర్కొన్నారు. వెంకట్ రాజం ప్రధానోపాధ్యాయులు ఇదివరకు చేసిన పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తమ కుటుంబ సభ్యుల కంటే ఎక్కువ కేర్ తీసుకొని ప్రతి ఒక్క విద్యార్థిని లోపాలు గమనించి అందరిని ఉన్నత స్థాయికి తీసుకువచ్చేందుకు ప్రతి చోట 100% రిజల్ట్ రావడానికి తీవ్రంగా కృషి చేసినట్లు పలువురు వెంకటరాజంను అభినందించారు. శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో విద్యార్థులు చేసిన అద్భుత నృత్య ప్రదర్శనలు చేసిన వారికి కూడా పరీక్ష ప్యాడ్స్ పెన్నులు ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎడుమల భూమారెడ్డి, పోతవేణి రాజశేఖర్, ముత్యపు రాజశేఖర్, కనికారాపు రాజేశం, పాఠశాల ఉపాధ్యాయల, కామిని లక్ష్మణ్, మహమ్మద్, పసియుద్దీన్, తునికి వెంకట సుదీర్, సిహెచ్ యుగధర్ రాజ్ , బక్కశెట్టి తిరుపతి, అక్క జ్యోతి లక్ష్మి,,పాలకుర్తి రామ్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ లో విద్యారంగానికి 15శాతం నిధులు కేటాయించాలి




**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం మేట్ పల్లి వచ్చే ఆర్థిక సంవత్సరానికి ప్రవేశ పెట్టబోయే రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 15%నిధులు కేటాయించాలని ఏబీవిపి నాయకులు మేట్ పల్లి తాశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి మారుతి మాట్లాడుతూ "విద్యారంగంలో సముల మార్పులు తీసుకొస్తామని, అధిక నిధులు కేటాయించి విద్యారంగ అభివృద్ధి కి కృషి చేస్తామని అనేక హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ విద్యారంగంపై సవతితల్లి ప్రేమ చూపిస్తుందాన్నారు. ఈ కార్యక్రమంలో మేట్ పల్లి పట్టణ కార్యదర్శి మంగళపల్లి మారుతి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభు రాజ్ , నిఖిలేష్, కార్యకర్తలు శివ తదితరులు ఉన్నారు.

# భైంసాలో ఘనంగా కామదహనం

- హాజరైన మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటేల్



**చట్టం భైంసా :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణం లోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో గత 40 సం రాల నుంచి కామ దహనం హోలీ పండుగ కుటుంబ సభ్యులతో తమ అనుచరులతో కలిసి ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ కామదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు చేపట్టి కామదహనం జరిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు అఖిలేష్ పటేల్ మనుమలతో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఈ రోజు భైంసా టౌన్ లోని కమల జిన్నింగ్ ఫ్యాక్టరీలో గత 40 సం రాల నుంచి కామ దహనం హోలీ పండుగ కుటుంబ సభ్యులతో మరియు తమ అనుచరులతో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు భోస్లే నారాయణ్ రావు పటేల్ జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కొడుకు అఖిలేష్ పటేల్ మనుమలతో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...



**చట్టం రామగుండం :** రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఈరోజు సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులో జరుగుతున్న సిఎల్పీ సమావేశాల సందర్భంగా సీఎంను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అవసరమైన నిధుల గురించి సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు తదితరులు పాల్గొన్నారు.

# కామదహనం చేసేటప్పుడు జాగ్రత్త

- మహిళల పట్ల మర్యాదగా ఉండాలి.
- ఎస్పీ డాక్టర్. జానకి షర్మిల




**చట్టం, నిర్మల్ ప్రతినిధి;**హోలీ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పి Dr జానకి షర్మిల, ఐపిఎస్ నిర్మల్ జిల్లా ప్రజలందరికీ పండుగ శుభాకాంక్షలు... జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పండుగ ఉత్సవం జరుపుకునేవారు జాగ్రత్తలు పాటించాలని కోరారు. యువత ఆదర్శంగా ఉండాలి, ప్రమాదాలకు దూరంగా ఉండాలి, ద్విచక్ర వాహనాలపై వేగంగా వెళ్ళవద్దు, సంప్రదాయ రంగులు ఉపయోగించడం ఆరోగ్యకరం అని తెలిపినారు. ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా ఉత్సవం జరుపుకోవాలి, సంప్రదాయ పండుగలు ఏవైనా ప్రజలు కలిసిమెలిసి ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలి అన్నారు. యువత వాహనాలను విచ్చలవిడిగా వేగంగా నడపవద్దు అని కోరినారు. నీటి ప్రవాహం, లోతైన నీటిలోకి వెళ్లి ప్రమాదాల బారిన పడవద్దు. తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలి అని విజ్ఞప్తి చేసినారు.

# రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** ఓటరు జాబితా, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై చర్చించేందుకు వీలుగా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, ఈ.ఆర్.ఓలతో గురువారం సాయంత్రం హైదరాబాద్ ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. జిల్లా ఎన్నికల అధికారులుగా వ్యవహరించే కలెక్టర్లతో పాటు ఈ.ఆర్.ఓలు తమతమ స్థాయిలలో పొలిటికల్ పార్టీ మీటింగ్ లు ఏర్పాటు చేసి అప్ డేట్స్ అందించాలన్నారు. సమావేశాల తేదీ, సమయాన్ని ఖరారు చేస్తూ ముందస్తుగానే రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయాలన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, చేసిన తీర్మానాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, సమావేశాల వివరాలను సీఈఓ కార్యాలయానికి, గుర్తింపు పొందిన పార్టీల ప్రధాన కార్యాలయాలకు పంపించాలని సూచించారు. కాగా, ఓటరు జాబితా సవరణకు సంబంధించి కొత్తగా వచ్చిన దరఖాస్తులను వెంటదివెంట పరిశీలిస్తూ సకాలంలో పరిష్కరించాలని సీ.ఈ.ఓ సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
శుక్రవారం
14.03.2025


# ప్రకృతి కి కృతజ్ఞత తెలుపడమే హోలీ

హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా...అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధా కృష్ణుల రంగుల ఆటలు...ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి.హోలీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. రంగుల పండుగ హోలీ ఎన్నో పాటలు కూడా హోలీ మీద ఉన్నాయి చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో... మరో ముఖ్యమైన పండుగ హోలీ హోలీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోలీ పండుగను జరుపుకుంటారు.పౌర్ణమి రాత్రి హోలికా దహనం గురువారం నాడు చేస్తారు. మరునాడు హోలీ ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోలీ వేడుకలను ఎంజాయ్ చేస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోలీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోలీ కూడా... వసంతం రాకను తెలియ చెప్పే పండుగ.భారతదేశం వ్యాప్తంగా హోలీని గొప్పగా జరుపుకుంటారు. ఒక్కోప్రాంతంలో ఒక్కోలా దీనిని చేసుకుంటారు. శ్రీకృష్ణుని జన్మస్థలమైన మధుర, బృందావనంలో




హోలీకి ప్రత్యేక ప్రాధన్యత ఉంది. మేజర్గా అన్ని చోట్ల రంగులతో సెలబ్రేట్ చేసుకుంటారు. హోలీ రోజున ఒకరిపై ఒకరు రంగులు చల్లుకోవడం తెలిసిందే, అంతేనా? కానీ ఇది మాత్రమే కాదు హోలీ రోజు రంగులను అందరు చల్లుకోరు. ముఖ్యంగా సోదర బంధం కలిగిన వారు ఒకరికొకరు చల్లుకోరు, తోడ బుట్టిన వారిపై రంగులు చల్లరు. ఈ రంగు చల్లడం అనేది బావా మరదల్లు, వరస అయ్యే వారితోనే రంగులాట ఆడతారు. అయితే స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. అందుకే గొడవలు జరగకుండా హిందీలో ఒక పాపులర్ సామెత ఉంటుంది.. 'బురా నా మానో... హోలీ హై' అని, పరిచయంలేని వారిపై రంగు చల్లినపుడు, వారు కోప్పడకుండా.. తప్పుగా అర్థం చేసుకోకండి.. ఈరోజు హోలీ పండగ, వేడుకల్లో పాల్గొనండి అంటూ హోలీని జరుపుకోవడాన్ని సూచిస్తుంది.

**ఆర్గానిక్ కలర్స్ వాడదాం:**

హోలీ ప్రధానంగా రంగుల చుట్టూ ఉంటుంది కాబట్టి. దీనిని ఆడేప్పుడు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోలీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి. ఎండలు ఎక్కువగా ఉన్నాయి,తిరగకుండా, హైడ్రేటెడ్గా ఉండాలా జాగ్రత్తపడాలి. జుట్టుకు నూనె రాస్తే రంగులు ఈజీగా వదిలిపోతాయి. కళ్లకు అద్దాలు పెట్టుకోవాలి. సన్ స్క్రీన్ వాడితే మరి మంచిది.హోలీ ఆట తర్వాత చెరువులు బావుల కాడికి వెళ్లి స్నానాలు చేస్తారు ఈత రాక మరణించే సందర్భాలు వున్నాయి యువత హోలీ ఆట తర్వాత బైక్స్ మీద ట్రిబుల్ రైడ్ చేసి మద్యం సేవించి మృత్యు వాత పడ్డ ఘటనలు ఉన్నాయి ఆనందంగా హోలీ జరుపుకుందాం పర్యావరణ హిత రంగులను వాడుదాం కెమికల్ రంగులు వాడ కుండా ఉందాం



**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా**
**మార్చి 14 న హోలీ పండగ సందర్భంగా**
**9848445134**

## జెడ్ పి హెచ్ ఎస్ ఉపాధ్యాయులకు మహిళా శిరోమణి అవార్డు



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 2025 మహిళా శిరోమణి అవార్డు అందుకున్న , కామారెడ్డి జిల్లా నసురుల్లా బాద్, జడ్పిహెచ్ఎస్ హైస్కూల్, ఉపాధ్యాయురాలు బాన్సువాడ పట్టణానికి చెందిన మల్లెపూల ఇందిర కు, ఉద్యోగ రీత్యా ఉపాధ్యాయ వృత్తిలో, ఉత్తమ సేవలందించినందుకు హైదరాబాద్లో ఉపాధ్యాయురాలు కు మహిళా శిరోమణి అవార్డులు ప్రదానం చేశారు. ఇందిరకు మహిళా శిరోమణి అవార్డు రావడం పట్ల నసురుల్లాబాద్ మండల ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు అభినందిస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

**జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**



**చట్టం / హనుమకొండ;** హోలీ పండుగను పురస్కరించుకుని కలెక్టర్ పి. ప్రావిణ్య జిల్లా ప్రజలకు హోలీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోలీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోలీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు. సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోలీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## సబ్ స్టేషన్ను సందర్శించిన జిల్లా ట్రాన్స్కో అధికారులు

- **విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలి జిల్లా ట్రాన్స్కో అధికారులు**



**చట్టం న్యూస్ నస్రుల్లాబాద్:** కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ సబ్ స్టేషన్ ను పరిశీలించిన జిల్లా ట్రాన్స్కో అధికారులు, నసురుల్లాబాద్ 33/11 కె.వి, సబ్ స్టేషన్ ను తనిఖీ చేసి, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మత్తుల, వివరాలను స్థానిక, ఏ ఈ అరవింద్ ను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు, విద్యుత్ సరఫరా లో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు, ఈ పరిశీలనలో జిల్లా ట్రాన్స్కో అధికారి ఎస్ ఈ శ్రావణ్ కుమార్, డి ఇ గంగాధర్, డి ఎం ఆర్ టి నాగరాజు, బాన్సువాడ ట్రాన్స్కో అధికారులు, నసురుల్లాబాద్ ఏఈ అరవింద్, స్థానిక లైన్ మెన్,పిరోజి, స్థానిక సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్



**చట్టం /హనుమకొండ:** వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో హనుమకొండ జిల్లాకు సంబంధించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్లు ( ఈవీఎంలు) భద్రపరచగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే త్రైమాసిక సాధారణ తనిఖీలలో భాగంగా ఈవీఎం స్ట్రాంగ్ రూములను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటు చేసిన భద్రత, సీసీ కెమెరాలు, రికార్డుల నిర్వహణ, తదితర రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూములలో భద్రపరిచిన ఈవీఎంలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, ఎన్నికల విభాగం నాయబ్ తహసిల్దార్ విఠలేశ్వర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవి శ్రీనివాస్ రావు , శ్యాంసుందర్, సయ్యద్ ఫైజల్లా, తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఆరోగ్యం పై అవగాహన అవసరం..

- **జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్..**



**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;**ప్రతి విద్యార్థికి మానసిక ఆరోగ్యం పై అవగాహన అవసరమని వైద్యారోగ్య శాఖ అధికారి చంద్రశేఖర్ అన్నారు.నేటి యువతలో మానసిక సమస్యలు పెరుగుతున్నాయని ఆయన అన్నారు. గురువారం తెయూ సౌత్ క్యాంపస్ లో సోషల్ వర్క్ విభాగం, సూర్య ఆరోగ్య సంస్థ ఆధ్వర్యంలో స్టూడెంట్ సపోర్ట్ కౌన్సెలింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై అవగాహన కోసం కౌన్సెలింగ్ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. శారీరక ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యంపైనా యువత దృష్టి పెట్టాలన్నారు. కార్యక్రమంలో సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ కోఆర్డినేటర్ రాజేందర్, మానసిక వైద్య నిపుణులు రవితేజ, జిల్లా మానసిక వైద్యాధికారి రమణ, క్యాంపస్ ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ డా రాజేశ్వరి, సోషల్ వర్క్ హెచ్ఓడీ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని విజయవంతం చేయండి ఎస్ ఎఫ్ ఐ

- **ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు. లక్ష్మణ్ నాయక్**
- **పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ**



**చట్టం గూడూరు ::**మార్చి 23వ తేదీన జరిగే ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం హనుమకొండ కాళోజి కళాక్షేత్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు బానోతు లక్ష్మణ్ నాయక్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.... ఎస్ఎఫ్ఐ నాయకులు అనేక ఉద్యమాల్లో పాల్గొని అక్రమ కేసులను ఎదుర్కొంటున్నారన్నారు గతంలో ఎస్ఎఫ్ఐ లో పనిచేసిన వారందరూ సమ్మేళనంగా ఏర్పడడం శుభ పరిణామం అని తెలిపారు. స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో ఏర్పడ్డ ఎస్ఎఫ్ఐ సంఘంలో విద్యార్థుల సమస్యల కోసం గూడూరులో ఎస్ఎఫ్ఐ నాయకులు పెద్ద ఎత్తున ఉద్యమించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎస్ఎఫ్ఐ మాజీ కార్యదర్శి బానోతు రాజన్, గూడూరు మండల మాజీ కార్యదర్శి మంగ మహేందర్, మండల మాజీ అధ్యక్షులు బట్టు సురేందర్, బోడ వీరన్న, వీరన్న అశోక్, జిల్లా కార్యదర్శి పుట్ట మధు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మక్కా మజిద్ ను దర్శనం చేసుకున్న హైకోర్టు సీనియర్ న్యాయవాది




**చట్టం న్యూస్ లింగంపేట్ :** ముస్లిం సోదరుల పవిత్ర ప్రాంతమైన మక్కా మసీదును రాష్ట్ర జల మండలి మాజీ సభ్యులు హైకోర్టు సీనియర్ న్యాయవాది మహమ్మద్ మొయినమ్మద్ ఖాద్రి మక్కా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లింల ఆరాధ దైవము మహమ్మద్ ప్రవక్త జన్మస్థలం మక్కా మసీదు కావడంతో రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది మొహమ్మద్ మోహినమ్మద్ ఖాద్రి తో పాటు లింగంపేట్ మైనార్టీ నాయకులు అబ్దుల్ వహాబ్ జమీల్ ఫిబ్రవరి 25న మక్కా మసీద్ దర్శనానికి బయలుదేరారు. మార్చ్ 5వ తారీఖున పవిత్ర రంజాన్ మాసం ఉపవాస దీక్షలో ఉండి పురస్కరించుకొని మసీదులో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మక్క మసీదును సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త ప్రపంచ శాంతిని కోరాడని తోటి వారికి సాయం చేయాలని ఆపదలో ఉన్న వారికి ఆదుకోవాలని ఆయన సందేశం ఇచ్చారన్నారు.పవిత్రమైన మక్కా మసీదును సందర్శించి దర్శనం చేసుకోవడం ప్రార్థన చేయడంతో జీవితం ధన్యమైందని అన్నారు.

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ కుమార్ విస్తృత పర్యటన



**చట్టం కోరుట్ల :**జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు కోరుట్ల పట్టణంలోని అయ్యప్ప గుట్ట బస్టాండ్ ప్రాంతంలో ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ప్లాంటును ప్రారంభించారు. వారితోపాటు 5 వ వార్డు ప్రజలు బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు ఉన్నారు. అనంతరం కోరుట్ల మండలంలోని ఐలపూర్ గ్రామంలోని ఏపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఎస్ ఎన్ కే వారియర్స్, ఆర్ ఆర్ ఆర్ ఇరుజట్లకు శుభాకాంక్షలు తెలిపి టోర్నమెంట్ ను ప్రారంభించారు. అనంతరం ఐలపూర్ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయం 21వ వార్షికోత్సవం సందర్భంగా గౌడ సంఘం పిలుపు మేరకు అమ్మవారిని దర్శించుకొని పూజలో పాల్గొని ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మేట్పల్లి పట్టణంలోని బీజేపీ సీనియర్ కార్యకర్తలు అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తల ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం మల్లాపూర్ మండలం ఫ్యాక్టరీ చిట్టాపూర్ లోని బీసీ, ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక సభ్యులు 13 14 తేదీలలో చిట్టాపూర్ గ్రామంలో జరుగబోతున్న రాజరాజేశ్వర, శ్రీ లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఆహ్వానించినారు, వారితోపాటు బీజేపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు బీజేవైఎం నాయకులు బీజేపీ కిసాన్ మోర్చా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి : యువ నేత అజయ్ రెడ్డి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ కు నిధులు మంజూరుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సువిశాల స్థలంలో ఇంటర్నేషనల్ స్థాయి విద్యకు దీటుగా నిర్మించాలని ఆదేశించారు. భూపాలపల్లి జిల్లాలో నియోజకవర్గానికి రూ. 200 కోట్లు మంజూరు అయ్యాయి. భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరం అయిన అన్ని భాద్యతలు తీసుకుంటాం అని నియోజకవర్గ అభివృద్ధి కి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. ఈ మేరకు రాష్ట్ర యూత్ కాంగ్రెస్ నాయకుడు అజయ్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఎంఎల్ఏ గండ్ర సత్య నారాయణ రావు ధన్యవాదాలు తెలిపారు.

## న్యూ కేం బ్రిడ్జి పాఠశాలలో హోలీ సంబరాలు..



**చట్టం / పరకాల ;**పరకాల పట్టణంలోని న్యూ కేంబ్రిడ్జి పాఠశాలలో గురువారం ముందస్తుగా హోలీ సంబరాలు పాఠశాల డైరెక్టర్ నల్ల సురేందర్ రెడ్డి ప్రిన్సిపాల్ శైలజా రెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు హోలీ సంబరాల్లో రంగురంగుల కలర్లు చల్లుకొని నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శైలజ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాల గురించి వివరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రజియా, అర్చన, మాలతి, పుష్పాంజలి, ధనలక్ష్మి, రక్షిత, కవిత, అఫ్రిన్, అంజలి, రాజేష్ సిబ్బంది విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా నిర్వహించుకోవాలి ఎస్సై విజయ్ కొండ



**చట్టం మద్నూర్;** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల ప్రజలు హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలని ఎస్సై విజయ్ కొండ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.హోలీ పండుగను పురస్కరించుకొని మండల ప్రజలకు పోలీసు శాఖ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ సందర్భంగా మండల ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలను నడపడం చేయడం నేరమని పేర్కొన్నారు. మండల ప్రజలు సురక్షితమైన సహజ రంగులను వాడి పండుగను నిర్వహించుకోవాలని, రసాయన రంగులను ఉపయోగించవద్దని పేర్కొన్నారు.యువత హోలీ పండుగ అనంతరం చెరువుల్లో లోతట్టు ప్రాంతాల్లో స్నానాలు ఆచరించే క్రమంలో జాగ్రత్తలు పాటించడం తప్పనిసరి అని సూచించారు. ముఖ్యంగా యువత తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ వారికి సరైన పద్ధతిని తెలియజేయాలని సూచించారు.

## ఏఎంసీ పాలకవర్గం సాధారణ సమావేశం..

- **రైతుల సహకారం మార్కెట్ కమిటీ అభివృద్ధి పాలకవర్గ ఉద్దేశం: చైర్మన్**



**చట్టం మద్నూర్ :** నిజామాబాద్ ఉమ్మడి జిల్లా లోనే పత్తి పంట కొనుగోళ్లలో ప్రఖ్యాత గాంచిన మద్నూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గ సాధారణ సమావేశం గురువారం ఏఎంసీ చైర్మన్ సౌజన్య రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ.. రైతులకు సహకారం మార్కెట్ కమిటీ అభివృద్ధి పరచడమే పాలకవర్గ ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మద్నూర్ మార్కెట్ కమిటీ ఆదాయం గురించి చర్చించినట్టు తెలిసింది. ఈ సాధారణ సమావేశంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్ పాలకవర్గం సభ్యులు ఇన్చార్జి సెక్రెటరీ శ్రీకాంత్, ఏఎంసి కార్యాలయ సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ కవిత జన్మదిన వేడుకలు

- **ప్రభుత్వ హాస్పిటల్లో పండ్ల పంపిణీ.**



**చట్టం /పరకాల ;** తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి అమ్మ అశోక్ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పుట్టినరోజు సందర్భంగా పరకాల ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్ల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం అశోక్ మాట్లాడుతూ కవితక్క ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ప్రజలకు నిరంతరం సేవ చేస్తూ ఉన్నతమైన పదవులను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పరకాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, బిఆర్ఎస్వీ మండల ప్రెసిడెంట్ గొట్టే అజయ్, మహమ్మద్ పాషా, హాస్పిటల్ ఆర్ఎంఓ బాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## అరుణాచల క్షేత్రంలో చల్లా దంపతులు..



**చట్టం / పరకాల;** తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచల క్షేత్రంలో అగ్నిలింగ రూపంలో అవతరించిన ఆ పరమేశ్వరుడిని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డి జ్యోతి దంపతులు దర్శించుకున్నారు.
మొదటగా గిరి ప్రదక్షణ చేసి అనంతరం స్వామీ వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పంచ భూతలింగ క్షేత్రాలలో ఒకటిగా అరుణాచలంలో అగ్నిలింగ రూపంలో వెలసిన ఆ పరమేశ్వరుడిని దరించుకోవడం సంతోషంగా ఉందన్నారు.ఆ పరమ శివుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

## నూతన సిపి సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య



**చట్టం /హనుమకొండ:** వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ బాధ్యతలు స్వీకరించగా హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో నూతన సిపి సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ ప్రావీణ్య మొక్కను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

8
@ChattamTV
శుక్రవారం
14.03.2025

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## అందరికీ హోలీ శుభాకాంక్షలు




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** గురువారం రోజున ముందస్తు నలంద విద్యాలయ యుపిఎస్ ఇందిర మ్మ కాలనీలో హోలీ సంబరాలు నిర్వహించారు. ఇందులో విద్యార్థులు వాళ్ళ జీవితాల్లో రంగులను నింపాలని మన భవిష్యత్తు మంచి కలర్ ఫుల్ గా ఉండాలని కెమికల్ కలర్ యూస్ చేయకుండా నాచురల్ కలలను వాడి ప్రతి విద్యార్థి జీవితంలో కొత్త వెలుగు నిండాలని కలర్ ఫుల్ గా జీవనం సాగాలని అన్ని సబ్జెక్టులో కలర్ ఫుల్ గా మార్పులు సంపాదించాలని పాఠశాల కరస్పాండెంట్ హెచ్ఎం గాలి పల్లి హరినాథ్ తెలియజేసి వాళ్ళని ఆశీర్వదించారు. ఇందులో విద్యార్థులు, ఉపాధ్యాయులు అనిత, గౌసియా బేగం, శిరీష రాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారికంగా కవయిత్రి మొల్లమాంబ జయంతిని ప్రభుత్వం నిర్వహించాలి



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోధుర్ గ్రామంలో కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధి కారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర,( శాలి వాహన) కుమ్మర సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు మామిడిపల్లి కృష్ణ కోరారు. గురువారం ఇబ్రహీంప ట్నం మండలం గోధుర్ గ్రామంలో కుమ్మరి సంఘము ఆధ్వర్యంలో నిర్మించిన కవయిత్రి మొల్లమాంబ విగ్ర హాన్ని ఆవిష్కరించి ఘనంగా నివాళులు అర్పించారు.. మొల్లమాంబ జయంతి సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగులోకి అనువదించిన గొప్ప కవయిత్రి, కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి ముల్లమాంబ 16వ శతాబ్దం కు చెందినదని అన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధి కారికంగా జయంతి వేడుకలను నిర్వహిస్తున్నదని కానీ రాష్ట్రవ్యాప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కృష్ణ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి సిరికొండ రాజన్న, ఉపాధ్యక్షుడు రాజారపు దేవదాస్, మెట్పల్లి డివిజన్ అధ్యక్షులు మరిపెల్లి శంకర్, ఇబ్రహీంపట్నం మండలం అధ్యక్షులు వెలిచాల శేఖర్, గోధుర్ గ్రామ శాఖ అధ్యక్షులు రాజరపు రాజేందర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

## ప్రజలకు హోలీ శుభాకాంక్షలు

- **సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ నిరంజన్ రెడ్డి**



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజక వర్గం మేట్ పల్లి సర్కిల్ పరిధిలోని ప్రజలు హోలీ పండగను అనందంగా సురక్షితంగా జరుపుకోవా లలి. శాంతి భద్రతలకు భంగం కలిగించే చర్యలు మద్యం మత్తులో వాహనాలు నడపడం చేయరాదు. తేదీ 14 03 2025 రోజు నాడు హోలీ పండగను ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుపుకోవాలి. సురక్షితమైన రంగులను ఉపయోగించండి, హానికరమైన రాసాయణాలున్న రంగులు వాడకండి. ఇష్టపడని వ్యక్తులు, వాహనదా రులపై రంగులు విసరడం కఠినంగా నిషేదించబడింది. పబ్లిక్ రోడ్లు బహిరంగ ప్రదేశాల్లో ఇతరులను ఇబ్బంది పెట్టడం అసభ్యంగా ప్రవర్తించడం చట్టం విరుద్ధం. శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రజల అసౌకర్యం లేదా ప్రమాదం కలిగించే ఏ చర్యలు అయినా కఠినంగా ఎదుర్కొనబడుతుంది. ఏ ఆదేశాలను ఉల్లంగించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజలు హోలీ పండగను ఆనందంగా సంతోషంగా కుటుంబ సభ్యులతో జరుపుకోవాలని మేట్ పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## చెరువులో పడి వృద్ధురాలు ఆత్మహత్య

**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండలంలోని మంబోజి పేట గ్రామానికి చెందిన పసులాది కాశవ్వ( 53 )అనే వృద్ధురాలు చెరువులో పడి ఆత్మహత్య చేసుకున్నట్లు చెందినట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలాఉన్నాయి,మృతురాలు నాలుగు రోజుల క్రితం గండివేట్ బంధువుల ఇంటికి వెళ్తానని చెప్పిఇంటి నుంచి వెళ్లిపోయిందన్నారు, మరుసటిరోజునా గండివేట్ బంధువుల కు ఫోన్ చేస్తే ఆమె రాలేదని చెప్పారు, ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల బంధుమి త్రుల వద్ద దూర ప్రాంతాల్లో వెతికిన ఆచూకీ లభ్యంగా లేదు. గురువారం ఉదయం మంబోజిపేట్ భవా నిపేట్ సమపంలోని సింగయ్య చెరువులో మృతదేహం కనిపించడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతురాలు గత కొన్ని రోజులుగా కాళ్ళు నొప్పులు భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు, సంఘటన స్థలానికి కుటుంబ సభ్యులు చేరుకున్నారు పోలీసులకు సమాచారం అందించగా లింగంపేట ఎస్సై వెంకట్రావు సంఘటన స్థలానికి చేరుకొని ఆత్మ హత్య గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు.శవాన్ని పంచనమ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ఆసుపత్రికి తరలించమన్నారు కుమారుడు కాశిరాం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నామన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్

**చట్టం / పరకాల ;**పరకాల మున్సిపల్ పరిధిలోని స్థానిక 18 వ వార్డులోని ఏకు నిర్మల కీ"శే "సురేష్ కుమార్ పుత్రిక చి"హారిక యొక్క నూతన వస్త్ర పుష్పాలంకరణ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి పాల్గొని ఆశీ ర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు అడప రాము, శనిగరపు రజని నవీన్ కుమార్,గొర్రె స్రవంతి రాజు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఒంటెరు శరత్ బాబు,బొచ్చు బాబురావు, దుప్పటి సుజయ్ తదితరులు పాల్గొన్నారు.



## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



**చట్టం :శంకరపట్నం :** షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక ఇల్లు పూర్తిగా దగ్ధమైన సంఘటన వివరాలు శంకరపట్నం మండలం లింగాపూర్, ఎరుకల గూడెం గ్రామానికి చెందిన ముద్రకొల గోపికి చెందిన రేకుల షెడ్ ఇంట్లో ఎవరూ లేని సమయంలో షార్ట్ సర్క్యూట్తో అకస్మాత్తుగా మంటల చెలరేగా యి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకితెచ్చారు. అయితే అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోయి, ఇంట్లో ఉన్న సామాగ్రి బంగారం, వెండి,5 లక్షల నగదు రూపాయలు పూర్తిగా కాలిపోయాయని, బాధితుడు లబో దిబోమంటున్నాడు, షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమై సుమారుగా 20 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు వెల్లడించాడు. ప్రభుత్వ సహాయం అందించాలని బాధితుడు కోరాడు.

# వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక

- **కృష్ణ భాస్కర్ కు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అభినందనలు**
- **భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్**



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు తెలంగాణ ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్ ఎంపిక అయ్యారు. స్టాటిస్టిక్స్ మరియు అనాలిటిక్స్ సంబంధించిన అంశంపై గత సంవత్సరం నుంచి ప్రపంచ బ్యాంకు ఫెలోషిప్ కోర్సు నిర్వహిస్తుంది. Massachusetts Institute of Technology (MIT) కోర్సు లో మాస్టర్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ లో చదువుకొని అందులో చేసిన ప్రాజెక్టు వర్క్ ప్రధాన ఆధారంగా ఈ ఫెలోషిప్ కు ఎంపిక చేశారు. ఈ ఏడాది ప్రపంచ వ్యాప్తంగా ఫెలోషిప్ కోసం 2600 పైచిలుకు దరఖాస్తులు వచ్చాయి. ఇందులో ప్రపంచ వ్యాప్తంగా 33 మంది ప్రభుత్వంలో పని చేసిన అధికారులను ఎంపికగా చేశారు. కాగా భారతదేశం నుంచి ఎంపికైన ఏకైక అధికారి కృష్ణ భాస్కర్ కావడం గమనార్హం. ఫెలోషిప్ లో భాగంగా వాషింగ్టన్ డిసీలో తొమ్మిది రోజుల పాటు నేరుగా ట్రైనింగ్ పొందేందుకు రావాలంటూ వరల్డ్ బ్యాంక్ అధికారులు కృష్ణ భాస్కర్ కు ఆహ్వానం పంపారు. ఆరు నెలల కోర్సులో భాగంగా ప్రత్యేక శిక్షణ తదుపరి డిజిటల్ అనుబంధంగా ఈ కోర్సు పూర్తి చేయాల్సి ఉంటుంది. ఫెలోషిప్ కు ఎంపికైన కృష్ణ భాస్కర్ అమెరికా వెళ్లడానికి ప్రభుత్వం అనుమ తులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కోర్సు కు సంబంధించిన వ్యయం మొత్తం వ్యయం మొత్తం వరల్డ్ బ్యాంక్ భరిస్తుంది. స్టాటిస్టిక్స్ మరియు అనా లటిక్స్ సంబంధించి అనుబంధాన్ని గుర్తించి ప్రపం చవ్యాప్తంగా ఈ రంగంలో ప్రభుత్వ అధికారులను ప్రోత్సహించాలనేది వరల్డ్ బ్యాంక్ ఆలోచన. ఈనెల 18 నుంచి 27 వరకు అమెరికాలో ప్రత్యక్ష కోర్సు జరుగనుంది.

కృష్ణ భాస్కర్ కు ఉపముఖ్యమంత్రి అభినందనలు ప్రతిష్టాత్మకమైన వరల్డ్ బ్యాంక్ ఫెలోషిప్ కు ఎంపికైన తన స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ ను గురువారం అసెంబ్లీ ఆవరణలో అభినందించారు. భారతదేశ వ్యాప్తంగా ఒకే ఒకరు ఎంపిక కావడం అది మన రాష్ట్రానికి చెందిన ట్రాన్స్కో సీఎండి కావడం పై హర్షం వ్యక్తం చేశారు.

## సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్పి లకు సన్మానం..



**చట్టం /పరకాల ;**పరకాలలోని ప్రవేట్ వేడుకల మందిరంలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వ ర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినో త్సవ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా న్యాయ సే వాధికార సంస్థ కార్యదర్శి క్షమాదేశ్ పాండే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశ జనాభాలో 50%ఉన్న మహిళలకు ఉద్యోగ,రాజకీయ,ఉపా ధి రంగాలలో సమాన అవకాశలు కల్పించాలని అన్నారు. సమాన అవకాశలు కల్పిచినప్పుడే సాధి కారత సాధ్యమని అన్నారు. అదేవిదంగా పరకాల ఏసీపీ టి.సతీష్ బాబు మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం వివిధ శాఖలతో పాటు పోలీస్ శాఖ కూడా పని చేస్తుందని,అవసరత ఉన్న మహిళలు పోలీసుశాఖను సంప్రదించాలని అన్నారు. సర్వో దయ యూత్ ఆర్గనై జేషన్ కార్యదర్శి డా పి.దామో దర్ మాట్లాడుతూ.. గత 30 సంవత్సరాలనుండి సంస్థ మహిళ సంక్షేమం,అభివృద్ధి కోసం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని,ఆర్ధికంగా సహాయం అందించడానికి వడ్డీలేని రుణాలు,వృ త్తి నైపుణ్య శిక్షణలు,మహిళా సహాయక కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఒంటరి మహిళలకు,వితంతువులకు,గృహ హింస కు గురైన మహిళలకు అండగా నిలిచి వారి హక్కుల కోసం,అభివృద్ధి కోసం పని చేయడం జరుగుతోం దని అన్నారు. తదనంతరం ఆర్పీలు కడారి అమ రావతి, అల్లె జ్యోతి రాణి, కోగిల సునీత, గడ్డం ఉమలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇందిర, రవీందర్, శ్రీలత, మెప్మా ఏడిఎంసీ సతీష్, ఆముదాల మల్లేశం గౌడ్, సఖి లీగల్ కౌన్సిలర్ శ్రీ దేవి,భారతి,సరిత,రాధా పాల్గొన్నారు

## పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ సేవలు చిరస్మరణీయం

- **ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు**



**చట్టం/ పరకాల;** పరకాల మండల ప్రత్యేక అధికారి డాక్టర్ కె వెంకటనారాయణ హనుమ కొండ ఉప సంచాలకులు సంయుక్త సంచాల కులు గా పదోన్నతి పై ఖమ్మం జిల్లా కు వెళ్ళిన సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి మండల ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ఫీల్డ్ అసి స్టెంట్లు మొదలు మండల స్థాయి అధికారులు అందరూ మాట్లాడుతూ డాక్టర్ వెంకటనారాయణ బదిలీ బాధాకరం కానీ ఏప్రిల్ మాసంలో పదవీ విరమణ ఉన్న సమయంలో పదోన్నతి పై వెళ్లడం సంతోష దాయకం అని వారు మండలంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చాకచక్యంగా పరిపాలన సాగించారని కొనియాడారు.ఈ సంద ర్భంగా డాక్టర్ కె వెంకటనారాయణ మాట్లాడుతూ పరకాల మండలంలో పంచాయతీ రాజ్ శాఖ లో సుదీర్ఘ అనుభవం కలిగిన యంపిడీఓ మంచి అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని తనకు ప్రత్యేక అధికారి గా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేశారని ప్రశంసించారు అనంతరం ఆయనను యంపిడీఓ, కార్యాలయ, ఈజియస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శు లు శాలువా మెమెంటో మరియు గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ, ఏపీఓ ఇందిర , హాస్టల్ వార్డెన్ లు అమృతరావ్ ,అందె రవి పంచాయతీ కార్యదర్శులు వెంకట లక్ష్మణ్, సుమలత రిజ్వానా ఫీల్డ్ అసిస్టెంట్లు కోమల తది తరులు పాల్గొన్నారు.


## ఏజెన్సీలో డాక్టర్ గీతా పావని వైద్య సేవలు అభినందనీయం..!



- **కిడ్నీ డే సందర్భంగా కిడ్నీ వైద్య నిపుణురాలిని అభినందించిన ఐద్వా**

**చట్టం భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో మహిళ కిడ్నీ వైద్యురాలు ఉండటం ఎంతో అవసరం అని గుర్తించి ఇతర ప్రాంతాలలో మంచి అవకాశాలు ఉన్నప్పటికీ ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో సూర్య ఆసుపత్రిని నెలకొల్పి ఈ ప్రాంత ప్రజలకు కిడ్నీ వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ గీత పావని అభినందినియురాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్య క్షురాలు డి సీతాలక్ష్మి సీనియర్ నాయకురాలు నాదెండ్ల లీలావతి అన్నారు. గురువారం ప్రపంచ కిడ్నీ డే సందర్భంగా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సూర్య హాస్పిటల్స్ కిడ్నీ వైద్య నిపుణు రాలు డాక్టర్ గీత పావని శాలువా తో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సీత లక్ష్మి లీలావతి లు మాట్లాడుతూ ఏజెన్సీ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో అత్యాధునిక సౌకర్యాలతో సూర్య ఆస్పత్రిని నెలకొల్పటమే కాక దయాలసిస్ సెంటర్ ను కూడా అందుబాటులో తీసుకురావడం అభినందనీయమని అన్నారు. చిన్న వయసులోనే వైద్య వృత్తిలో రాణిస్తున్న గీత పావని భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని వారు ఆకాం క్షించారు. ఏజెన్సీలో అనునిత్యం కిడ్నీ సంబంధిత వ్యాధులు వ్యాధులతో బాధపడుతూ హైదరాబాద్ ఖమ్మం విజయవాడ వంటి సుదీర్ఘ ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి నుండి ఇక్కడే అన్ని రకాల కిడ్నీ వైద్య సేవలు అందడం ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు జి జీవనజ్యోతి, వై పూర్ణిమ, నాగలక్ష్మి, కనక శ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరు చేయించుకోవాలి




**చట్టం కామారెడ్డి ప్రతినిధి;** బాన్సువాడ మండల బోర్లం గ్రామంలోకొద్ది రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందిన వారికి శ్రీరామ్ చిట్స్ ఇన్సూరెన్స్ వారి తరపున చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. గురువారం బోర్లం గ్రామంలో శ్రీరామ్ చిట్స్ DGM ఆధ్వర్యంలో ఆనరోగ్యంతో మృతి చెందిన బసిరెడ్డి సుదర్శన్ రెడ్డితమ్మలిసంగయ్య ,టేకుల బసవయ్య ,కుటుంబాలకు శ్రీరామ్ చిట్స్ ఇన్సూరెన్స్ ద్వారా మంజూరైన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా డిజిఎం మాట్లాడుతూ ప్రమాద బీమా ఇన్సూరెన్స్ ప్రస్తుత జీవిత కాలంలో ఎంతో ముఖ్యమైనవని అవి మరణించిన కుటుంబాలకు ఎంతగానో చేయుతనిస్తుందని ఆయన పేర్కొన్నారు పాలసీ చేసిన సభ్యులు మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు కూడా పెన్షన్ వర్తిస్తుందని ప్రతి నెల పెన్షన్ శ్రీరామ్ చిట్స్ ఇన్సూరెన్స్ ద్వారా ఇది ఒక అత్యుత్తమైన కొత్తపథకాన్ని ప్రారంభించామని ఆయన తెలియజేయడం జరిగింది ప్రతి ఒక్కరూ తమ స్తోమతను బట్టి ఇన్సూరెన్స్ ను తప్పకుండా చేయించుకోవాలని తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పట్లోళ్ల దేవేందర్ రెడ్డి, బాన్సువాడడివిజన్ ఉద్యమ ఫోరం ప్రధాన సలహాదారు బసిరెడ్డి మోహన్ రెడ్డి, మాజీఎంపిటిసి మన్నె విట్టల్, గొబ్బురుసాయి రెడ్డి ,మంద దత్తు ,ఐకెపివివో మల్లేశ్వరి, సాయిలు, అన్నం హనుమాన్లు, గాండ్ల పెద్ద సాయిలు, గడ్డి సాయిలు ,గాండ్లచిన్న సాయిలు మాజీ వార్డ్ మెంబర్ మన్నె నాగభూషణం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఏజియం సతీష్ కుమార్ డివిజన్ మేనేజర్ శ్రీనివాస్ బ్రాంచ్ మేనేజర్ నవీన్ కుమార్ డెవలప్మెంట్ ఆఫీసర్లు ఏజెంట్స్ స్టాఫ్ గ్రామ ప్రజలు పాలసీదారులు తదితరులు పాల్గొన్నారు

## ఏర్పాట్లు పూర్తి చేయాలి..



**(చట్టం ప్రతినిధి కామారెడ్డి)** జిల్లాలో రబీ సీజన్ ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో పౌరసరఫరాలు, వ్యవ సాయ, పోలీసు, రవాణా, మార్కెటింగ్, సహకార, తదితర శాఖాధికారులతో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడా రు.ఈ సీజన్లో 2.61లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారని, 4.88 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 1.32లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ది గుబడులు రానున్నట్లు చెప్పారు. ఈ మేరకు జిల్లాలో సన్నాల కొనుగోలుకు 63, దొడ్డురకం కోసం 334 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి, సివిల్ సప్లయ్ డీఎం రాజేందర్, డీటీవో శ్రీనివాస్ రెడ్డి, డీఏవో తిరుమల ప్రసాద్, డీఎంవో రమ్య, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బిసి అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ



**చట్టం రామగుండం :** సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసో సియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా నియమింపబడిన అర్జీ.1 బీసీ లైజన్ అధికారి పెరుమాళ్ళ శ్రీనివాస్ ని జిఎం కి పరిచయం చేస్తూ మరియు బిసి అసోసియేషన్ క్యాలెండర్ జిఎం లలిత్ కుమార్ చేతుల మీదుగా ఆవి ష్కరించారు.ఈ కార్యక్రమంలో జిఎం మాట్లాడుతూ ముందుగా అందరికీ అభినందనలు తెలిపారు, బీసీ సంక్షేమం కోసం కృషి చేస్తానని.బీసీ యొక్క ఐక్యత లో ఉండే శక్తిని వివరిస్తూ సింగరేణి తీసుకునే అన్ని నిర్ణయాలు బీసీ అభ్యున్నతికి పాటుపడతాయని జిఎం తెలిపారు. ఈ కార్యక్రమానికి బీసీ ముఖ్య సలహాదారు చిలక శ్రీనివాస్ బీసీ ఏరియా లైసెన్ ఆఫీసర్ పెరు మాళ్ళ శ్రీనివాస్ ప్రెసిడెంట్ పి వసంత్ కుమార్, జనరల్ సెక్రెటరీ వుట్ల దేవాచారి, ట్రెజరర్ దేవులపల్లి రాజేందర్, వైస్ ప్రెసిడెంట్ చందా శ్రీనివాస్, చిందం శ్రీనివాస్, కోలా మల్లేశం హనుమాన్ల నవీన్ మరియు అన్ని మైన్ కార్యదర్శులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరకాలలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష




**చట్టం /పరకాల ;** పరకాల పట్టణ కేంద్రంలో నాలుగ వరోజు రిలే నిరాహార దీక్ష కొనసాగిస్తూ మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు నాలుగో రోజు దీక్షను కొనసాగిస్తూమాదిగ మాదిగ ఉప కులాలకు ఈరోజు నుంచి జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో మాదిగ లకు 11 శాతం రిజర్వేషన్ కేటాయించి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఏకుశంక ర్ మాదిగ కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పెండల మహేందర్ మాదిగ, పెండల రవీందర్ మాదిగ, ఏకు రమేష్ మాదిగ, పెండెల ఉదయ్ మాదిగ, పెండల రవికుమార్ మాదిగ, కేతపాక శంకర్ మాదిగ, కొమ్ముల చిరంజీవి మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షు కొయ్యడ కుమార మాదిగ, ఎంఆర్పిఎస్ పరకాల మండలం ప్రధాన కార్యదర్శి పాల్గొన్నారు.

## కేసులను పెండింగ్ ఉంచకండి..

- **జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర**




**చట్టం కామారెడ్డి ప్రతినిధి ;**పోలీస్ కేసులను పెండింగ్లో ఉం చవద్దని ఎస్పీ రాజేష్ చంద్ర సూచించారు. కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పీ కార్యాలయాన్ని గురువారం ఆయన సంద ర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ పరిసరాలు, రికార్డు గదులు పరిశీలించారు. సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేష న్లకు సంబంధించి అధికారులు, సిబ్బంది వివరాలను ఏఎస్పీ చైతన్యరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య ఉన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM